రాయలసీమ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఏదీ?

- విభజన హామీలను అమలు చేయని కేంద్రం
- బిజెపి నుంచి వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు బయటకు రావాలి
- ప్రజారక్షణ భేరి యాత్రలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్

2

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 94 | విజయవాడ, శనివారం 4 నవంబర్ 2023 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 4 November 2023 | Rs

ఆఫ్ఘన్ ఖాతాలో మరో గెలుపు

- నెదర్లాండ్స్‌పై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం

21నుంచి కుల గణన

- 15న భూ పంపిణీ
- పోలవరం ముంపు గ్రామాల ప్రజలకు రిజిస్ట్రేషన్లు ఉచితం
- మంత్రివర్గ నిర్ణయాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 21వ తేది నుండి ఈ ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టేందుకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఆర్ధిక, సామాజిక, విద్య, జీవనోపాధి , జన సమతుల్యత అనే అంశాలపై వివరాలు సేకరించడం ఆర్ధిక ,సామాజిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు దోహదపడుతుందని మంత్రి మండలి అభిప్రాయపడింది. దీనికి సంబంధించి జిల్లాల్లో వివిధ కుల సంఘాలతో కలెక్టర్లు సమావేశాలు నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా 5 ప్రాంతాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని కూడా మంత్రిమండలి నిర్ణయించింది, సమావేశానంతరం మంత్రి మండలి నిర్ణయాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ సచివాలయంలో మీడియాకు వివరించారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాల పునరావాసంలో భాగంగా ఏలూరు జిల్లా పరిధిలోని పోలవరం, వేలూరుపాడు, కుక్కునూరు మండలాల పరిధిలో 12,984 కుటుంబాలకు . రాజమహేంద్రవరం జిల్లాలోని దేవీ పట్నం, కూనవరం, వర రామచంద్రాపురం మండలాల్లో 3,823 కుటుంబాలకు కేటాయించిన ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్ ఉచితంగా చేయాలని మంత్రి మండలి నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. అదే విధంగా భూమి కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ భూమి కేటాయింపునకు సంబంధించిన రిజిస్ట్రేషను కూడా ఉచితంగానే చేయనున్నట్లు తెలిపారు. విశాఖపట్టణం జిల్లాలో నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు, యూజర్ చార్జీల నుంచి మినహాయింపు ఇవ్వాలనే ప్రతిపాదనకు

కేబినెట్ సమావేశంలో పాల్గొన్న సిఎం జగన్మోహన్‌రెడ్డి, మంత్రులు

మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెప్పారు. ఈనెల 15న భూమిలేని పేదలకు భూ పంపిణీ, లంక భూములకు యాజమాన్యపు హక్కులు, ఇనామ్ భూములు, దళితులకు సంబంధించి శ్మశానవాటికలకు స్థలాల కేటాయింపుకు సంబంధించి భూ పట్టాలు పంపిణీ చేయాలని కూడా మంత్రిమండలి నిర్ణయించినట్లు తెలిపారు.

పరిశ్రమల భూకేటాయింపుల్లో మార్పులు

. పరిశ్రమలకు భూ కేటాయింపుల విధానంలో మార్పునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పరిశ్రమలకు మరింత అనుకూలత కోసం లీజు విధానం స్థానే సేల్ డీడ్ విధానంలో కేటాయింపులు చేయాలని నిర్ణయించారు. పరిశ్రమలకోసం మాత్రమే ఆ భూమిని వినియోగించేలా తగిన షరతులతో ఈ విధానం తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పరిశ్రమలకు భూ కేటాయింపులపై కొత్త పాలసీ రూపకల్పన, న్యూ ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీకి ఆమోదముద్ర వేసింది. 50 ఎకరాల లోపు ఎపిఐఐసి కేటాయించిన 285 భూ కేటాయింపులకు మంత్రి మండలి ఆమోదముద్ర వేసింది. ప్రముఖ క్రీడాకారుడు సాకేత్ మైనేనికి గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కూడా క్యాబినెట్ నిర్ణయించింది. 2023-24 ఖరీఫ్ ధాన్యం సేకరణకు మార్క్‌ఫెడ్ కు రూ. 5వేలకోట్ల రుణ మంజూరు, ప్రభుత్వ గ్యారెంటీకి కూడా ఆమోద ముద్ర వేసింది ధాన్యం సేకరణ సివిల్ స ప్లైస్ కార్పొరేషన్, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంల చేయనున్నారు.

జోనల్ వ్యవస్థలో మార్పులు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3.64శాతం డిఎ (01.07.2022నుంచి) ఇవ్వాలన్న ఆర్థికశాఖ నిర్ణయాన్ని క్యాబినెట్ రాటిఫై చేసింది. ప్రభుత్వ సర్వీసులకు సంబంధించిన లోకల్ క్యాడర్స్ అండ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ డ్రాఫ్ట్ ఆర్డర్ 2023ను, జోనల్ వ్యవస్థలో మార్పులకు కూడా మంత్రి మండలి ఆమోదంతెలిపింది, ప్రస్తుతం ఉన్న నాలుగు జోన్లను ఆరు జోన్లకు మార్చడంతో పాటు రెండు మల్టీజోన్లకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మార్కాపురం మెడికల్ కాలేజీలో 21 పోస్టులు నెఫ్రాలజీ డిపార్టుమెంట్ ఏర్పాటుతో పాటు పలాస తరహాలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారి కోసం కిడ్నీ పరిశోదనా కేంద్రం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

విద్యుత్తు డ్యూటీల్లో మినహాయింపులు:

ఎపి ఫెర్రో అల్లాయిస్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు వివిధ రకాల విద్యుత్తు డ్యూటీల్లో మినహాయింపులు కల్పించాలని మంత్రిమండలి నిర్ణయించింది. ఫెర్రో అల్లాయిస్ కంపెనీలకు ఎలక్ట్రిసిటీ డ్యూటీ నుంచి కొంత మినహాయింపు ఇవ్వాలన్న ప్రతిపాదనకు ఆమోద ముద్ర వేసింది.

సంక్రాంతికి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు:

రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీకి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఒక్కో జర్నలిస్టుకు మిగతా 5లో

నిరుద్యోగులకు నిరాశ

క్యాబినెట్ నిర్ణయాలపై సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రాష్ట్రమంత్రిమండలి నిర్ణయాలు నిరుద్యోగులను నిరాశపరిచాయని సిపిఎం రాష్ట్రకమిటీ విమర్శించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మెగా డిఎస్సి ప్రకటిస్తామని ఊరించిన రాష్ట్రప్రభుత్వం ఎటువంటి నిర్ణయం చేయకపోవడంతో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లినట్లు అయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 18వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 40వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్రప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించిందని గుర్తుచేశారు. ఈ ఏడాది 12వేల మంది ఉపాధ్యాయులు పదవి విరమణ చేయబోతున్నారని తెలిపారు. అయినప్పటికీ ఖాళీగా ఉన్న పోస్టులను నింపుతామని, మెగా డిఎస్సి ప్రకటిస్తామని, గిరిజన యువతకు ప్రత్యేక డిఎస్సి ప్రకటిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను నింపి యువతకు ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజాగర్జన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బివి రాఘవులు తదితరులు

బిజెపికి మద్దతా?

వైసిపి, టిడిపి, జనసేనవి ప్రజావ్యతిరేక రాజకీయాలు

- వివరించేందుకే ప్రజా రక్షణ భేరి
- 15న విజయవాడ బహిరంగసభను జయప్రదం చేయండి : బి.వి రాఘవులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతిస్తూ వైసిపి, టిడిపి, జనసేనలు రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక రాజకీయాలుచేస్తున్నాయని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు అన్నారు. ఈనెల 15న విజయవాడలో జరగనున్న ప్రజారక్షణ భేరి బహిరంగసభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సన్నాహక సభలో బివిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా, దళిత, గిరిజన వ్యతిరేక రాజకీయాలను వైసిపి, టిడిపి, జనసేనలు బలపరుస్తున్నాయన్నారు. వాటిని ప్రజలకు వివరించడమే ప్రజారక్షణ యాత్ర లక్ష్యమని చెప్పారు. దీనిలో భాగంగా 15వ తేది విజయవాడలో జరగనున్న బహిరంగ సభను జయప్రదవ చేయాలని పిలుపునిచ్చారు. దళితులు, గిరిజనుల హక్కులను హరించేలా పార్లమెంటులో చట్టాలు చేస్తున్న బిజెపికి సంపూర్ణంగా మద్దతు ఇస్తూ ఆ పార్టీలు రాష్ట్రంలో మోసపూరిత రాజకీయాలు చేస్తున్నాయని తెలిపారు. పార్లమెంటులో మద్దతిస్తూ రాష్ట్రంలో సాధికార యాత్రలు చేయడమేంటని ప్రశ్నించారు. వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రుల ఉపన్యాసాలు వింటుంటే హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఒకవైపు సామాజిక న్యాయాన్ని సంహరిస్తూ మరోవైపు తామే కాపాడుతున్నామంటూ ఊరేగింపులు, సంబరాలు చేస్తూ సాధికారితను అపహాస్యం చేశారన్నారు. ఉపాధి హామీ పనులకు కోతలు విధించారని, బడ్జెట్లో నిధులు తగ్గించారని, దీనికి వైసిపి మద్దతు తెలిపిందని చెప్పారు. పనికి ఆహార పథకం మీద ఆధారపడేది ఎక్కువమంది దళితులు, పేదలేనని వివరించారు.

ఇదేం సామాజిక న్యాయం...?

దళితులు, గిరిజనుల హక్కులను హరించడం ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువలను 125 అడుగుల లోతున పాతిపెడుతోందని రాఘవులు వ్యాఖ్యానించారు. ఆ చర్యలను ఏమాత్రం ప్రతిఘటించకుండా, అడుగడుగునా రాజీ పడుతున్న వైసిపి విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని పెడుతున్నట్లు చెబుతోందని, ఇదేం సామాజిక న్యాయమని ఆయన ప్రశ్నించారు. నవంబర్ 26న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిసిందని, అది రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజని చెప్పారు. దళితుల హక్కులపైనా, రాజ్యాంగంపైనా, ప్రజాస్వామ్యంపైనా జరుగుతున్న దాడిని ఏ మాత్రం పట్టించుకోకుండా ఆ రోజున విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నారని అన్నారు. లౌకికవాదానికి, ఫెడరలిజం, సామాజిక న్యాయానికి ప్రజాస్వామ్యానికి బిజెపి తూట్లు పొడుస్తుంటే, వాటన్నింటికి మద్దతిస్తున్న వైసిపికి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఉందని భావిస్తే బిజెపి అనుసరిస్తున్న సామ్రాజ్యవాద మిగతా 5లో

ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో ఏర్పాటైన సభలో మాట్లాడుతున్న తపన్ సేన్, భారీగా హాజరైన ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లు

ఒపిఎస్‌ను పునరుద్ధరించండి

- కాంట్రాక్టు నియామకాలు రద్దు చేయండి
- ఢిల్లీలో గర్జించిన ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లు
- రామ్‌లీలా మైదానంలో వేలాది మందితో భారీ ర్యాలీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోగా జాతీయ పింఛను పథకం (ఎన్‌పిఎస్)ను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని (ఒపిఎస్‌ను) పునరుద్ధరించకుంటే కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల నేతలు హెచ్చరించారు. కాంట్రాక్టు నియామకాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడిక్కడ రామ్‌లీలా మైదానంలో కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంటు ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ (సిసిజిఇడబ్ల్యు), ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంటు ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎఐఎస్ జిఇఎఫ్), స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ), ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంటు పెన్షనర్స్ ఫెడరేషన్ (ఎఐఎస్ జిపిఎఫ్), నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్ల అసోసియేషన్ (ఎన్‌సిసిపిఎ) సంఘాలు సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీలో దేశ నలుమూలల నుంచి వేలాదిమంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు పాల్గొన్నారు. 'ఎన్‌పిఎస్ రద్దు చేయాలి, ఒపిఎస్ పునరుద్ధరించాలి, ఎన్ఇపిని వెనక్కి తీసుకోవాలి' అని డిమాండ్ చేస్తూ ఇంగ్లీష్, హిందీ భాషలతోపాటు ప్రాంతీయ భాషల్లో డిమాండ్లతో కూడిన ప్లకార్డులు, బ్యానర్లు చేబూని దేశ మిగతా 5లో

ఎలక్టోరల్ బాండ్లతో ప్రజాస్వామ్యానికే ముప్పు!

- మనీలాండరింగ్ నిబంధనలకు విరుద్ధం
- గ్లోబల్ ఎన్‌పిఓ కొయిలేషన్ నివేదిక వెల్లడి
- ఎఫ్ఎటిఎఫ్ చట్రపరిధిలోకి తీసుకురావాలని సూచన

ముంబయి : ఎలక్టొరల్ బాండ్లతో ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందని, మనీ లాండరింగ్‌కు పట్టపగ్గాలుండవని గ్లోబల్ ఎన్‌పిఓ కొయిలేషన్ తన తాజా నివేదికలో వ్యాఖ్యానించింది. ఆర్థిక కార్యకలాపాల టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఎటిఎఫ్) చట్రపరిధిలో ఎన్నికల బాండ్ల పథకాన్ని చేర్చాలని కోరింది. పేరులేకుండా వెలువడే ఈ ఎన్నికల బాండ్ల వల్ల రాజకీయ అవినీతి మరింతగా ఊడలు వేసే అవకాశముందని పేర్కొంది. పాలక పార్టీకి విరాళాలు ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలుసుకునే పౌరుల హక్కును ఇది కాలరాస్తోందని పేర్కొంది.

అజ్ఞాతంలోని నాగరిక సమాజానికి చెందిన వ్యక్తులు ఈ నివేదికను రూపొందించారు. ప్రజాస్వామ్యానికి ఈ ఎన్నికల బాండ్ల పథకం కలిగించే సంక్లిష్ట ముప్పును నిశితంగా వివరించింది. జి-7 దేశాలు 1989లో అంతర్ ప్రభుత్వ సంస్థగా ఏర్పాటు చేసిన ఎఫ్ఎటిఎఫ్ మనీ లాండరింగ్, తీవ్రవాదం, తీవ్రవాద కార్యకలాపాల వ్యాప్తికి నిధులు అందజేయడం వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రపంచ కార్యాచరణకు నేతృత్వం వహిస్తోంది.

దేశంలో ఎన్నికల బాండ్ల పథకం వల్ల ఎదురయ్యే ముప్పును పరిశీలించాల్సిందిగా కొయిలేషన్, ఎఫ్ఎటిఎఫ్‌ని కోరుతోంది. ఈ బాండ్లపై సుప్రీంకోర్టు విచారణ మూడు రోజులపాటు జరిగిన నేపథ్యంలో కొయిలేషన్ కూడా తన నివేదికను బయటపెట్టింది. దీనిపై విచారణ పూర్తి చేసిన సుప్రీం తన తీర్పును రిజర్వ్ చేసుకుంది.

ఎన్నికల బాండ్ల పథకం పారదర్శకంగా లేకపోవడమే కాదు, చట్టబద్ధమైన మార్గాల ద్వారా మనీ లాండరింగ్‌కు గేట్లు తెరుస్తోందని గ్లోబల్ కొయిలేషన్ నివేదిక పేర్కొంది. 2017లో భారత రిజర్వ్ బ్యాంక్ చెప్పిందే ఇప్పుడు కొయిలేషన్ కూడా పునరుద్ఘాటించింది. ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టడాన్ని ఆర్‌బిఐ తీవ్రంగా వ్యతిరేకించింది. తన అభ్యంతరం చెబుతూ కేంద్ర ఆర్థిక శాఖకు లేఖ కూడా రాసింది. బాండ్లు కొనుగోలు చేసిన వ్యక్తులు, సంస్థల పేర్లు వెల్లడించకపోవడం పిఎంఎల్‌ఎ నిబంధనల స్ఫూర్తిని దెబ్బతీస్తోందని పేర్కొంది.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల

నోటిఫికేషన్ విడుదల

- 10 వరకు నామినేషన్ల స్వీకరణ

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

119 స్థానాలున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు తెరతీస్తూ ఎన్నికల సంఘం శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. నామినేషన్ల స్వీకరణ, ఎఆర్ఒల వివరాలు, ఇతర నిబంధనలతో రిటర్నింగ్ అధికారులు ఫారం-1 విడుదల చేశారు. దీంతో, శుక్రవారం నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 10వరకు (సెలవు దినాలు మినహా) నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉంది. 13న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 15 వరకు గడువు ఉంది. నవంబర్ 30న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. సమస్యాత్మక నియోజకవర్గాలైన సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్. మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలకే ముగియనుంది. మిగిలిన నియోజకవర్గాల్లో సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగనుంది. అభ్యర్థులు వారి నేరాల చిట్టాను స్పష్టంగా పేర్కొనాలని, వాటి వివరాలను మూడు దఫాలు వార్తా పత్రికల్లో యథాతథంగా ప్రచురించాలని కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) నిర్దేశించింది. అభ్యర్థి జైలులో ఉన్న పక్షంలో అక్కడి అధికారుల ఎదుట ప్రమాణం చేసి, వారి ధ్రువీకరణతో పత్రాలు పంపాల్సి ఉంటుంది.



డిఎస్‌పిలను అనుమతించలేం

- సిఐడి పిటిషన్‌ను తోసిపుచ్చిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

చంద్రబాబు వెంట ఇద్దరు డిఎస్‌పిలు ఉండేందుకు అనుమతించాలన్న సిఐడి వినతిని హైకోర్టు తోసిపుచ్చింది. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాల్లో చంద్రబాబు ప్రకటనలు ఇవ్వకుండా నియంత్రిస్తే అది ఆయన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రభావితం చేసినట్లే అవుతుందని చెప్పింది. చంద్రబాబుకు నాలుగు వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు ఉత్తర్వుల్లో షరతులు విధించాలని సిఐడి దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు శుక్రవారం తీర్పు వెల్లడించారు. చంద్రబాబు కంటికి శస్త్రచికిత్స నిమిత్తం మధ్యంతర బెయిల్ మంజూరు చేశాక ర్యాలీ నిర్వహించారని సిఐడి పేర్కొంది. విపక్ష నేతగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేసే బాధ్యతలను నిర్వహించకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు పేర్కొంది. బెయిల్‌పై విడులయ్యాక చంద్రబాబు రాజకీయ ర్యాలీ, పబ్లిక్ మీటింగ్‌ను ఏర్పాటు చేసినట్లుగా ఆధారాలు లేవంది. చంద్రబాబును అభినందించేందుకు అభిమానులు వచ్చినట్లుగా సిఐడి ఇచ్చిన వీడియో స్పష్టం చేస్తోందని తెలిపింది. ఇది దర్యాప్తునకు ఆటంకం కోణంగా పరిగణించలేమంది. చంద్రబాబు రాజకీయ ర్యాలీలు, బహిరంగ సభలు పెట్టకూడదు అని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ఎఐజి ఆస్పత్రి నుంచి చంద్రబాబు డిశ్చార్జి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వైద్య పరీక్షల కోసం గురువారం గచ్చిబౌలి ఎఐజి ఆస్పత్రిలో చేరిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు శుక్రవారం మధ్యాహ్నం డిశ్చార్జి అయ్యారు. గ్యాస్ట్రోఎంటరాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ కె రాజేష్ ఆధ్వర్యంలో కార్డియాలజీ, పల్మనాలజీ, డెర్మటాలజీ విభాగాలకు చెందిన డాక్టర్ల బృందం చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని సమీక్షించింది. డాక్టర్ల సూచన మేరకు చంద్రబాబుకు రక్త, మూత్ర పరీక్షలు, ఇసిజి, 2డి ఎకో, కాలేయ, మూత్రపిండాల పనితీరు, అలర్జీ స్క్రీనింగ్ ఇతర టెస్టులు నిర్వహించారు. వైద్య పరీక్షలన్నీ సాధారణంగానే ఉన్నట్లు తెలిసింది. డిశ్చార్జి సమయంలో చంద్రబాబు వెంట ఆయన భార్య నారా భువనేశ్వరి. పలువురు టిడిపి నేతలు ఉన్నారు. ఎఐజి నుంచి ఆయన నేరుగా ఎల్‌వి ప్రసాద్ కంటి ఆస్పత్రికి వెళ్లారు.

బుద్ధా వెంకన్నకు సిఐడి నోటీస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్నకు ఎపి సిఐడి శుక్రవారం నోటీసులు అందజేసింది. వైద్య పరీక్షల కోసం హైదరాబాద్‌కు వెళ్లిన బుద్ధా వెంకన్నకు సిఐడి అధికారులు అక్కడికే వెళ్లి నోటీసులను స్వయంగా అందజేశారు. జడ్జిలను ధూషించారన్న అభియోగాలపై ఆయనకు ఎపి సిఐడి నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలతోనే నోటీసులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ నోటీసులకు వెంటనే వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు.

సిఎం జగన్‌కు కృతజ్ఞతలు

- కొమ్మినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మీడియా ప్రతినిధులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం పట్ల సిఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ఇవ్వనున్న ఇళ్ల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని మీడియా ప్రతినిధులకు ఛైర్మన్ సూచించారు.

రాయలసీమ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఏదీ?

- విభజన హామీలను అమలు చేయని కేంద్రం
- బిజెపి నుంచి వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు బయటకు రావాలి
- ప్రజారక్షణ భేరి యాత్రలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్

శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎం.ఎ.గఫూర్

ప్రజాశక్తి ప్రతినిధి-యంత్రాంగం

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా రక్షణభేరి బస్సు యాత్ర శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో ప్రారంభమై నల్లమాడ, కదిరి మీదుగా అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెకు చేరుకుంది. అంతకుముందు ప్రజా రక్షణభేరి బస్సు యాత్రకు బైక్, ఆటోల ర్యాలీతో స్వాగతం పలికారు. ఆయా చోట్ల ఏర్పాటు చేసిన సభల్లో గఫూర్ మాట్లాడుతూ.. విభజన సమయంలో వెనుకబడిన ప్రాంతాలకు ఇస్తామన్న ప్యాకేజీని కేంద్రం నుంచి రాబట్టడంలో జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబు ప్రభుత్వాలు విఫలమయ్యారని అన్నారు. వెనుకబడిన రాయలసీమ అభివృద్ధి విషయంలో ఇద్దరూ మోసం చేశారని విమర్శించారు. అనంతపురం జిల్లాకు హంద్రీనీవా తీసుకొస్తామని, కడపలో ఉక్కు పరిశ్రమ, రాయదుర్గంలో కుదురేముఖ్ ఉక్కు పరిశ్రమ, చిత్తూరులో బెల్ పరిశ్రమ, కర్నూలులో డిఫెన్స్ ఫ్యాక్టరీ పెడతామని హామీనిచ్చారని గుర్తు చేశారు. ఇందులో ఏ ఒక్క హామీనీ అమలు చేయకుండా మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని అన్నివిధాలుగా మోసం చేసిన బిజెపితో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు జతకడుతున్నాయని మండిపడ్డారు. మతోన్మాద బిజెపి చెర నుంచి ఆ పార్టీలు బయటకు రావాలని సూచించారు. బిజెపి మతతత్వ అజెండాను అమలు చేస్తూ, రాజ్యాంగాన్ని కాలరాసి మనువాదాన్ని దేశంలో అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి మైనార్టీలు, దళితుల పట్ల దాడులు చేయిస్తోందన్నారు. కార్పొరేటర్లకు కొమ్ముకాస్తూ లక్షలాది కోట్ల రూపాయలను రాయితీగా ప్రకటిస్తున్న కేంద్రం ఇటు కార్మికులకు, అటు కర్షకులకు చేసిందేమి లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కరువు విలయతాండం చేస్తుంటే ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఫలితంగా వేలాది మంది నగరాలకు వలసలు వెళుతున్నారని తెలిపారు. రాజకీయంగా విపక్షాలను, ప్రజా సంఘాలను ఎక్కడికక్కడ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిర్బంధించడం, అణచివేయడం కక్ష సాధింపు చర్యల్లో భాగమని పేర్కొన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు వేలాది ఎకరాలు భూమిని కట్టబెడుతున్న ప్రభుత్వం పేదలు చిన్న గుడిసెలు వేసుకుంటే వాటిని నిర్ధాక్షణంగా కూల్చివేయడం దారుణమన్నారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో రూ.పది లక్షల కోట్లు అప్పులు చేసి పెద్దలకు కట్టబెట్టిందన్నారు. ఇందులో నుంచి ఏడాదికి రూ.ఐదు వేల కోట్లు రాయలసీమ ప్రాంతానికి ఖర్చు పెట్టినా ఈపాటికి అభివృద్ధి చెంది ఉండేదని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన రాయలసీమ ప్రాంత ప్రాజెక్టుల పూర్తిపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర నాయకులు డి రమాదేవి మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులదరినీ రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికలకు ముందు వైసిపి హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక ఆ హామీని అమలు చేయకుండా విస్మరించిందన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమామహేశ్వరావు ప్రసంగించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ నాయకులు భాస్కరయ్య, శివనాగవేణి, ప్రజలు, రైతులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

దళితులకు రక్షణేదీ?

- టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవరు సుబ్రమణ్యం వరకు ఎంతోమంది దళిత బిడ్డలు బలికాగా, తాజాగా మరో దారుణం చోటుచేసుకుందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడు కాండ్రు శ్యామ్‌కుమార్‌ను కొందరు నిర్బంధించి నాలుగు గంటలు చిత్రహింసలు చేయడమే కాకుండా మంచినీళ్లు అడిగితే సభ్యసమాజం తలదించుకునేలా మూత్రం పోసి అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌కు ఏమాత్రం మానస్సాక్షి ఉన్నా.. ఈ అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత దళితులకు న్యాయం చేసేందుకు ఏర్పాటైన ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ విక్టర్ బాబు కూడా ప్రభుత్వంలో బాధితుడిని అని వాపోవడం జగన్ జమానాలో దళితులపై అణచివేత చర్యలకు పరాకాష్ట అని అన్నారు.

12 ప్రత్యేక సెషన్లు, 4 ఈవెంట్లు

- నీటిపారుదల రంగం నిర్వహణపై సుదీర్ఘ చర్చలు
- విశాఖలో రెండో రోజూ కొనసాగిన ఐసిఐడి సదస్సు

సదస్సులో పాల్గొన్న పలు దేశాల ప్రతినిధులు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ఈ నెల 2న విశాఖ సాగర తీరంలోని రాడిషన్ బ్లూ హోటల్‌లో ప్రారంభమైన 25వ ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్ (ఐసిఐడి) సదస్సు రెండో రోజైన శుక్రవారం ఫలప్రదంగా సాగింది. ఈ కాంగ్రెస్‌లో 12 స్పెషలైజ్డ్ సెషన్లతో పాటు 4 సైడ్ ఈవెంట్స్ జరిగాయి. తొలి రోజు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈ కాంగ్రెస్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నెల 4 వరకూ ఈ కాంగ్రెస్ జరగనుంది. రెండో రోజు 12 సెషన్లలో ప్రధానంగా నీటిసరఫరా పద్ధతులపై 64 ప్రశ్నల వరకూ వివిధ దేశాల ప్రతినిధుల నుంచి వచ్చాయి. సాగునీటి రంగం నిర్వహణ ఒక సవాలుగా మారిన నేపథ్యంలో ప్రపంచంలో అవలంబిస్తోన్న విధానాలపై 40 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 1,300 మంది నిపుణులు పేపర్లను సమర్పించారు. చర్చల్లో పాల్గొన్నారు. నాలుగు సైడ్ ఈవెంట్లను యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎఒ), ఇంటర్నేషనల్ వాటర్ మేనేజిమెంట్ ఇనిస్టిట్యూట్ (ఐడబ్ల్యుఎం), ఇండియన్ నేషనల్ కమిటీ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్ (ఎన్‌సిఐడి), ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చి ఫౌండేషన్ (ఎంఎస్-ఎస్ఆర్ఎఫ్), నార్వే స్పెషల్ టాపిక్స్ గ్లోబల్ మ్యాపింగ్ ఇరిగేషన్ పొటెన్షియల్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి.

గిరిజన వర్సిటీకి భవనాలు నిర్మించాలి

- బిజెపితో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు కుమ్మక్కు
- ప్రజారక్షణ భేరీలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, కె లోకనాథం

విజయనగరంలో ఆంధ్రా యూనివర్సిటీ ఎయు క్యాంపస్ పాత భవనంలో తాత్కాలికంగా నిర్వహిస్తోన్న గిరిజన యూనివర్సిటీ వద్ద సిపిఎం బృందం

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

గిరిజన యూనివర్సిటీకి త్వరితగతిన శాశ్వత భవన నిర్మాణ సముదాయాన్ని నిర్మించి, అధ్యాపకులను పూర్తి స్థాయిలో నియమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కె.లోకనాథం డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక విద్యారంగంలో ప్రయివేటీకరణ విధానాలు వేగవంతం చేసిందని, అందులో భాగంగానే ప్రభుత్వ రంగంలో యూనివర్సిటీల ఏర్పాటుపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ప్రజారక్షణ భేరీలో భాగంగా శ్రీకాకుళం జిల్లా మందసలో ఈ నెల 2న ప్రారంభమైన బస్సుయాత్ర బుధవారం శ్రీకాకుళం జిల్లా చిలకపాలెం, విజయనగరం జిల్లా పూసపాటిరేగ, విజయనగరం, భీమసింగి, జామి, ఎస్‌కోట, కొత్తవలస మీదుగా విశాఖ జిల్లా పెందుర్తి వరకూ సాగింది. విజయనగరంలో మెడికల్ కాలేజీకి ఎదురుగా ఆంధ్రా యూనివర్సిటీ ఎయు క్యాంపస్ పాత భవనంలో నిర్వహిస్తోన్న గిరిజన యూనివర్సిటీని ప్రజారక్షణ భేరి బృందం సందర్శించింది. ఆయా ప్రాంతాల్లో జరిగిన బహిరంగ సభల్లో వై.వెంకటేశ్వరరావు, కె.లోకనాథం మాట్లాడుతూ విభజన హామీలను నెరవేర్చకుండా, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేసిందన్నారు. పైగా, విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టిందని, నిర్వీర్యం చేయాలని చూస్తోందని విమర్శించారు. రాష్ట్రాల హక్కులపై దాడి చేస్తోందని, రాష్ట్రాలకు న్యాయంగా ఇవ్వాల్సిన నిధులను ఇవ్వడం లేదని, రాష్ట్రాలను అప్పుల్లో ముంచుతోందని దుయ్యబట్టారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి నిరుద్యోగ యువతను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోసగించిందని విమర్శించారు. ఇటువంటి పార్టీతో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు కుమ్మక్కై రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. విజయనగరంలో తాత్కాలిక నిర్వహిస్తోన్న గిరిజన యూనివర్సిటీ భవనంలో తగినన్ని గదులు, ప్రయోగశాల వంటి మౌలిక సదుపాయలు కరువయ్యాయని తెలిపారు. ప్రయోగాల కోసం విద్యార్థులు ప్రయివేట్ కళాశాలలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. హాస్టల్ సదుపాయం లేకపోవడం వల్ల ప్రయివేట్‌గా గదులు తీసుకొని ఉండాల్సి వస్తోందని, ఇది విద్యార్థులకు ఆర్థిక భారం అవుతోందని తెలిపారు. కేంద్రం అనుసరిస్తోన్న ప్రజావ్యతిరేక విధానాలను రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అమలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి బిజెపి చేసిన మోసంపై జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఎందుకు ప్రశ్నించడం లేదో ఆ పార్టీ కార్యకర్తలు ఒక్కసారి ఆలోచించాలని కోరారు. పాలకులు అనుసరిస్తోన్న విధానాల వల్లే జ్యూట్, ఫెర్రో ఎల్లాయీస్ పరిశ్రమలు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ సహా సహకార రంగాన్ని బలోపేతం చేస్తానని హామీ ఇచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక ఆధునీకరణ పేరుతో ఈ ఫ్యాక్టరీని మూసేయడం మోసగించడమేనని తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.5 లక్షల ఉద్యోగాలను, 40 వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లాలోని తోటపల్లి, రామతీర్థ ప్రాజెక్టులకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం ప్రజలపై భారాలు వేస్తున్నాయని, కార్పొరేట్లకు లాభాలు వచ్చేలా పాలన సాగిస్తున్నాయని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.వి.నాగేశ్వరరావు, హరిబాబు మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధులు ప్రబలడంపై అధ్యయన కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్‌పై పన్నులను ఎత్తేస్తే లీటర్ పెట్రోల్‌ను రూ.60కే ఇవ్వవచ్చని తెలిపారు. ధరల పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని వివరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ప్రభావతి, కె.ధనలక్ష్మి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల కార్యదర్శులు డి.గోవిందరావు, తమ్మినేని సూర్యనారాయణ, జివిఎంసి కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాత్ర బృందానికి అన్నిచోట్లా వివిధ తరగతుల ప్రజలు, వివిధ సంఘాల నాయకులు వినతిపత్రాలు అందజేశారు.

జెన్‌కోకు సుల్యారీ గనుల బొగ్గు

- ఎపిఎమ్‌డిసి ద్వారా వెలికితీత
- ఇరు శాఖలతో మంత్రి పెద్దిరెడ్డి సమీక్ష

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మధ్యప్రదేశ్‌లోని సుల్యారీలో ఎపిఎమ్‌డిసి సొంతంగా నిర్వహిస్తున్న గనుల నుంచి ఎపిజెన్‌కో బొగ్గు తెచ్చుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంధన, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇరు శాఖలను ఆదేశించారు. ఈ అంశంపై ఇంధన, గనులశాఖల ఉన్నతాధికారులతో సచివాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఎపిఎమ్‌డిసి ఆధ్వర్యంలోని గనుల ద్వారా వెలికితీస్తున్న బొగ్గును రాష్ట్ర అవసరాల కోసం వినియోగించుకునేందుకు ఉన్న అన్ని అవకాశాలనూ పరిశీలించాలని జెన్‌కో అధికారులను ఆదేశించారు. సుల్యారీ గనుల నుంచి సరఫరా అయితే అందుబాటు ధరలో జెన్‌కో థర్మల్‌ప్లాంట్లకు బొగ్గు అవసరాలు తీరే వీలుందని అన్నారు. దీనికోసం నిబంధనల ప్రకారం అనుసరించాల్సిన విధానాన్ని ఖరారు చేయాలని ఇరు శాఖలకు సూచించారు. త్వరలోనే ఎపిఎమ్‌డిసి నిర్వహించే టెండర్ల ప్రక్రియలో పాల్గొని బొగ్గు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జెన్‌కో అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో వివిధ ప్రాంతాల్లో బొగ్గు గనుల కోసం నిర్వహించే వేలంలో ఎపిఎమ్‌డిసి-ఎపి జెన్‌కో జాయింట్ వెంచర్‌గా పాల్గొంటాయని చెప్పారు. ఎపిఎమ్‌డిసి ద్వారా బొగ్గు వెలికితీసి, జెన్‌కో ద్వారా థర్మల్ విద్యుదుత్పత్తి చేస్తామని వెల్లడించారు. బొగ్గు లభించే ప్రాంతంలోనే జెన్‌కో ప్లాంట్లను ఏర్పాటుచేసి రవాణా భారం లేకుండా విద్యుదుత్పత్తి, పంపిణీ ద్వారా మెరుగైన ఫలితాలను సాధించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ విధానం ద్వారా వేసవిలోనూ బొగ్గు కొరత లేకుండా జాగ్రత్త పడవచ్చని అన్నారు. ఈ సమావేశంలో ఇంధన, గనులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె విజయానంద్, గోపాలకృష్ణ ద్వివేది, జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధరబాబు, గనులశాఖ డిఎంజి విజి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బడుగుల పాలన

- వైసిపి సామాజిక బస్సు యాత్రలో వక్తలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి - రెంటచింతల, మాచర్ల (పల్నాడు జిల్లా)

రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల పరిపాలన సాగుతోందని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. వైసిపి చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర శుక్రవారం పల్నాడు జిల్లా రెంటచింతల నుండి మాచర్ల వరకూ సాగింది. మాచర్లలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ. సమాజంలో అత్యధికంగా ఉన్న బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలను ఇతరులతో పోటీ పడేలా ఉన్నత స్థితికి తేవడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. బాపట్ల ఎంపి నందిగం సురేష్ మాట్లాడుతూ సాధారణ కార్యకర్తను ఎంపిగా గెలిపించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనని తెలిపారు. నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వరికిపూడిశెల ప్రాజెక్టుకు అటవీ శాఖ అనుమతులు సాధించామని, సిఎం త్వరలోనే శంకుస్థాపన చేస్తారని తెలిపారు. నరసరావుపేట పార్లమెంటు పరిధిలో నాలుగు కేంద్రీయ విద్యా సంస్థలను తెచ్చామని, రూ.3 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయని, ఒక మెడికల్ కాలేజీ తెచ్చామని, జెఎన్‌టియుకు సొంత భవనాలు నిర్మిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

దీక్షల్లో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ కార్మికులు

'ఉక్కు' జోలికొస్తే సహించం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

త్యాగాలతో ఏర్పడి రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటుపరం చేయాలని చూస్తే సహించేది లేదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ హెచ్చరించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 995వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ట్రాఫిక్, ఆర్ఎండి, కన్‌స్ట్రక్షన్ విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో విశాఖ ఉక్కు కర్మాగారం యాజమాన్యం కుట్రలు చేస్తోందన్నారు. ఒకవైపు జిందాల్ కంపెనీని ఆహ్వానిస్తూనే మరోవైపు స్టీల్‌ప్లాంట్‌లోని విలువైన యంత్రాలను ప్రయివేటు వారికి ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే ప్లాంట్‌లో ఉత్పత్తిని తగ్గించారని, కొన్ని విభాగాలను మూసివేసి నష్టాలవైపు నెడుతున్నారని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఒకవైపు కార్మికుల ప్రయోజనాలను దెబ్బ తీస్తూ, ఉద్యోగోన్నతులు కల్పించకుండా అనేక అవరోధాలు సృష్టిస్తూ పారిశ్రామిక అనిశ్చితికి పురిగొల్పుతున్నారని విమర్శించారు. దేశ వ్యాప్తంగా విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమానికి స్పందన లభిస్తోందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి ప్లాంట్‌ను పూర్తిస్థాయి ఉత్పత్తితో నడిపించాలని కోరారు. సొంత గనులు కేటాయించాలని, విస్తరణ కోసం చేసిన అప్పులను మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు రాజు, ఎస్.ఈశ్వరరావు, పి,అప్పారావు, ఆర్.శ్రీనివాసరావు, అశోక్ పాల్గొన్నారు.

నవంబరు సంక్షేమ కేలండరు విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నవంబరు నెల సంక్షేమ కేలండరును రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. నవంబరు 7న వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్, నవంబరు 15న భూమి లేని నిరుపేదలకు అసైన్డ్ భూముల పంపిణీ, 22(ఎ) జాబితా నుంచి ఇనామ్ భూముల మినహాయింపు, ఎస్‌సిల కోసం శ్మశానవాటికల ఏర్పాటుకు భూమి, ఎస్‌సి కార్పొరేషన్ రుణాల ద్వారా భూమి కొనుగోలు చేసిన వారికి ఆ రుణాలు మాఫీ చేయడంతోపాటు ఆ భూములకు పూర్తి హక్కులు కల్పించడం, నవంబరు 28న విద్యా దీవెన కార్యక్రమం, నవంబరు 30న షాదీతోఫా, వైఎస్ఆర్ కళ్యాణమస్తు అమలుచేయనుంది.

జగన్‌ను వేధించిన పార్టీకి మద్దతు తగదు

- తెలంగాణలో కాంగ్రెస్‌కు షర్మిల మద్దతుపై సజ్జల వ్యాఖ్య

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి, తన సోదరుడు అయిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వేధించి అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఎన్నికల్లో లబ్ధి చేకూర్చేలా వైఎస్ షర్మిల మద్దతు ప్రకటించడం సరైందికాదని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. రాజకీయం ఆమె వ్యక్తిగతమని, నిర్ణయాలు తీసుకోవడం కూడా ఆమె ఇష్టమని అన్నారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం పట్ల సజ్జల శుక్రవారం మీడియాతో మాట్లాడారు. వైఎస్ షర్మిల తెలంగాణలో ఓ పార్టీకి అధ్యక్షులుగా ఆమె నిర్ణయాలు ఆమె ఇష్టమని, తమకు ఈ రాష్ట్రానికి చెందిన రాజకీయాలే ముఖ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబాన్ని వేధించిందన్నారు. రాష్ట్రంలో బిజెపి అధ్యక్షులుగా వుంటూ పురందేశ్వరి.. చంద్రబాబు కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. అవినీతికి పాల్పడిన వారిని పురందేశ్వరి వెనకేసుకురావడం తగదన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం

- పది నుంచి తిరుచానూరులో కార్తీక బ్రహ్మోత్సవాలు : ఇఒ

ప్రజాశక్తి - తిరుమల

అందరి సహకారంతో శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించినట్లు టిటిడి ఇఒ ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ ఇఒ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు కార్తీక బ్రహ్మోత్సవాలు పదో తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించేందుకు విస్తత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

19న నిర్వహించే పుష్పయాగం ప్రత్యేక కార్యక్రమంలో యాత్రికులు పాల్గొనేందుకు వీలుగా నవంబరు నాలుగన వెయ్యి టికెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామని, ఒక్కొక్క టికెట్ రూ.700గా నిర్ణయించామని చెప్పారు. అక్టోబర్ నెలలో 21.75 లక్షలమంది యాత్రికులు శ్రీవారిని దర్శించుకున్నారని, రూ.108.65 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు.

భానుప్రకాష్‌రెడ్డి వ్యాఖ్యలకు ఖండన

పార్వేట మండపం, అలిపిరి పాదాల మండపం వద్ద గల విశ్రాంతి మండపాల పునర్నిర్మాణానికి సంబంధించి బిజెపి రాష్ట్ర నాయకులు భానుప్రకాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఇఒ ఎవి.ధర్మారెడ్డి ఖండించారు. పార్వేట మండపం స్థానంలో కళాఖండాలను యథాతథంగా ఏర్పాటు చేసి నూతన మండపాన్ని పునర్నిర్మించామని, ఇది అత్యంత సుందరంగా ఉందని తెలిపారు. అయితే సదరు బిజెపి నేత పాత మండపమే బాగుందని వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు. ఈ రెండు మండపాలు ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా పరిధిలో లేవని, వీటి పునరుద్ధరణకు పురావస్తు శాఖ అనుమతులు అవసరం లేదని చెప్పారు.



జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి, తదితరులు

వ్యవసాయ శాఖపై అభాండాలు వేయొద్దు

- కరువు మండలాలు ప్రకటించేది విపత్తు శాఖ
- మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కరువు మండలాలపై టిడిపి నాయకులు అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. గుంటూరులోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) కార్యాలయంలో మైక్రో ఎటిఎంలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కరువు మండలాలను విపత్తు నిర్వహణ శాఖ ప్రకటిస్తుందని, కేంద్ర విపత్తు నిర్వహణ శాఖ సూచనల మేరకు వర్షపాతం, విస్తీర్ణం, వేడిగాలులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపారు. కేవలం వ్యవసాయ శాఖ ఒక్కటే ఈ నివేదికలు ఇవ్వదని, వివిధ శాఖల సమన్వయంతో కరువు మండలాలను విపత్తు నిర్వహణ శాఖ ప్రకటిస్తుందని చెప్పారు. ఒక్క సీజన్‌లో ఎంపికవ్వని మండలాలు తరువాత సీజన్‌లో ఎంపికవ్వొచ్చని తెలిపారు. రాష్ట్రంలో పశ్చిమగోదావరి డిసిసిబ్యాంకు తప్ప మిగతా అన్ని లాభాల్లో నడుస్తున్నాయన్నారు. డిపాజిట్లు పెరగడంతో రైతులకు ఇచ్చే రుణాల శాతం కూడా గణనీయంగా పెరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, ఆప్కాబ్ ఛైర్‌పర్సన్ ఎం.ఝాన్సీరాణి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా తదితరులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనపై అవగాహన

• సిఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అవినీతిని పూర్తిగా నిర్మూలించేందుకు గానూ ప్రజలకు పెద్దయెత్తున అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి అన్నారు. అమరావతిలోని సచివాలయంలో విజిలెన్స్ నిరోధక శాఖ, ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో విజిలెన్స్ నిఘా అవగాహన వారోత్సవాల్లో భాగంగా వర్క్ షాప్ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అందుకు ప్రజల నుంచి అందే సహకారాన్ని రూపొందించిన విజిలెన్స్ మాన్యువల్, విజిలెన్స్ హ్యాండ్ బుక్‌ను ఆవిష్కరించారు. సిఎస్ జవహర్‌రెడ్డితోపాటు డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎపిహెచ్‌ఆర్‌డిఐ జనరల్ ఆర్‌పి సిసోడియా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ కుమార్ విశ్వజిత్, విజిలెన్స్ కమిషనర్ వీణా ఈష్ తదితరులు మాన్యువల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ప్రతియేటా అక్టోబరు 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని వారం రోజులపాటు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందులో భాగంగానే 'సే నో టు కరప్షన్, కమిట్ టు ది నేషన్' అనే నినాదంతో ఈ నెల ఐదు వరకు జరిగే వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన 14400 యాప్, కాల్ సెంటర్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

రికవరీ ఆఫీసర్ కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

RP/206/2020 in OA/610/2018

(1) కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, హిందూ కాలేజీ హైస్కూల్ క్యాంపస్, గుంటూరు (ఎఆర్ఎమ్‌బి విజయవాడ ద్వారా) వర్సెస్ M/s. లక్ష్మీ నారాయణి కాటన్ మిల్ మరియు ఇతరులు మధ్యనున్న ఒ.ఎ. నెం.610/2018నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ 25.07.2022 తేదీన జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.2,56,22,341.75/- (అక్షరాల రెండు కోట్ల యాభై ఆరు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల నలభై ఒక్క రూపాయలు మరియు డబ్భై ఐదు పైసలు) తో వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు ఆర్.పి.నెం.206/2020 నందలి తీర్మానములు అమలు పరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) M/s. లక్ష్మీ నారాయణి కాటన్ మిల్, ప్రొప్రయిటర్: శ్రీమతి గుండా సుధారాణి, డి.నెం. 4-5-19, 1వ అంతస్తు, 1/2, విద్యానగర్, గుంటూరు జిల్లా-522006.

(CD-2) శ్రీమతి గుండా సుధారాణి, భర్త: జి. పూర్ణచంద్రరావు, డి.నెం. 4-5-19, 1వ అంతస్తు, 1/2, విద్యానగర్, గుంటూరు జిల్లా-522006.

(CD-3) శ్రీ మండల పాముల రెడ్డి, తండ్రి: ఎమ్. వెంకట సుబ్బారెడ్డి, డి.నెం.25-10-78/8, 3వ లేన్, శ్రీనివాసరావుపేట, గుంటూరు జిల్లా-522006.

(CD-4) శ్రీ గుండా పూర్ణ చంద్రరావు, తండ్రి: జివి గాలేశ్వరరావు, డి.నెం. 4-5-19, 1వ అంతస్తు, 1/2, విద్యానగర్, గుంటూరు జిల్లా-522006.

(3) తేది 16.10.2023 నాటికి బకాయి రూ. 3,58,93,179.40/- (తేది 16.10.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 06.12.2023, సా॥ 4 గం.ల వరకు　　వేలం తేది: 08.12.2023

షెడ్యూలు	ఆస్తి విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-బి లోని ఐటమ్ నెం. 1	ప్లాట్ నెం.23 లోని 320 చ॥గ॥ Location Coordinates 16.212644, 80.312082	రూ. 14,40,000/-	రూ. 1,44,000/-	రూ. 10,000/-	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు
షెడ్యూల్-బి లోని ఐటమ్ నెం. 2	ప్లాట్ నెం.24 లోని 220 చ॥గ॥ Location Coordinates 16.212473, 80.312053	రూ. 9,90,000/-	రూ. 99,000/-	రూ. 10,000/-	

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682 వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా 07.12.2023 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ కారుమంచి కుమార్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695), ఇ-మెయిల్ ఐడి:armvij@canarabank.com వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు: షెడ్యూలు-బి (డాక్యుమెంట్ నెం.99/2014 లోని ఆస్తి)

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-జిల్లా, నడింపాలెం గ్రామపంచాయతీ & గ్రామం, సుప్రియ ఎన్‌క్లేవ్, ఫేజ్-II, డి.నెం.2/C1, 2/C2, 11/A2, 11/A3, 11/A4, 11/B3, 11/B4, మొత్తం 320 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం గల ప్లాట్ నెం. 23. హద్దులు: తూర్పు : 33 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 38, దక్షిణం: గుండా సుధారాణి ప్లాట్ నెం.24. ఉత్తరం: 33 అ॥ వెడల్పు రోడ్డు.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-జిల్లా, నడింపాలెం గ్రామపంచాయతీ & గ్రామం, సుప్రియ ఎన్‌క్లేవ్, ఫేజ్-II, డి.నెం.2/C1, 2/C2, 11/A2, 11/A3, 11/A4, 11/B3, 11/B4, మొత్తం 220 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం గల ప్లాట్ నెం. 24. హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 37, దక్షిణం: ప్లాట్ నెం.25, ఉత్తరం: గుండా సుధారాణి ప్లాట్ నెం.23.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.19-10-2023 న జారీచేయడమైనది)

సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II

కాఫీ తోటల నిర్వహణను గాలికొదిలేసిన ప్రభుత్వం

• రైతులకు ప్రోత్సాహకాలు, గిట్టుబాటు ధర ఏవీ? : వి.శ్రీనివాసరావు • అల్లూరి జిల్లాలో ప్రజారక్షణ భేరి బస్సు యాత్రకు అపూర్వ ఆదరణ

పెదబయలు మండలం ఈదులుపుట్టులో కాఫీ రైతుల సమస్యలను తెలుసుకుంటున్న వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఏజెన్సీలో కాఫీ తోటల పెంపకం నిర్వహణను ప్రభుత్వం గాలికొదిలేసిందని, గిరిజన రైతులకు ప్రోత్సాహకాలు, గిట్టుబాటు ధర అందించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసగిస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. అసమానతలు లేని అభివృద్ధిని కాంక్షిస్తూ సిపిఎం ఆధ్వర్యాన తలపెట్టిన ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర శుక్రవారం అల్లూరి జిల్లాలోని పెదబయలు, పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి మండలాల్లో సాగింది. ఆయాచోట్ల ఈ యాత్రకు ఘన స్వాగతం లభించింది. గిరిజనులు తమ సమస్యలపై యాత్రా బృందానికి వినతిపత్రాలు అందజేశారు. పెదబయలు మండలం ఈదులుపుట్టు గ్రామంలో గిరిజన రైతుల కాఫీ తోటలను వి.శ్రీనివాసరావు, యాత్రా బృందం సభ్యులు పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాడేరులో కాఫీ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ సామల రమేష్‌తో సమావేశమై కాఫీ రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం పాడేరులో జరిగిన బహిరంగ సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏజెన్సీలో కాఫీ, మిరియాల పెంపకాన్ని నాడు ప్రభుత్వాలు ఎంతో ప్రోత్సహించాయని, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాఫీ తోటల నిర్వహణకు రైతులకు నిధులు ఇవ్వకుండా నిరుత్సాహపరుస్తున్నాయని అన్నారు. అరకు కాఫీ అంతర్జాతీయ ఖ్యాతి గడించినా గిరిజన రైతులకు మాత్రం గిట్టుబాటు ధర దక్కడం లేదని తెలిపారు. కాఫీ కిలోకు రూ.500, మిరియాలకు రూ.వెయ్యి ధర కల్పించాలన్న గిరిజన రైతుల డిమాండ్‌కు అనుగుణంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రోత్సాహకాల కింద కాఫీ రైతులకు చెల్లించాల్సిన కోట్ల రూపాయలను నాలుగేళ్లుగా ఇవ్వకపోవడం దారుణమన్నారు. గిరిజన ప్రాంతంలో అభివృద్ధి కానరాకున్నా, ఆదివాసీలకు అన్యాయం జరుగుతున్నా ఈ ప్రాంత ఎంపి, ఎమ్మెల్యేలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. 'ప్రజలు మిమ్మల్ని గెలిపిస్తే నియోజకవర్గాల్లో ప్రజలకే మీరు కనిపించరా' అంటూ వారిని నిలదీశారు. ఏజెన్సీలో తొమ్మిది తెగల గిరిజనులు నేటికీ అత్యంత వెనుకబడి ఉన్నారని తెలిపారు. గిరిజన ప్రాంతంలో హైవే రోడ్లను వేస్తున్నది గిరిజనులపై ప్రేమతో కాదని, అటవీ సంపదను కొల్లగొట్టడానికేనని విమర్శించారు. ఆదివాసీల హక్కుల అదుపు పెడితే ఆదివాసీల ఉనికికే ముప్పని తెలిపారు. నాటి బ్రిటిష్ పోరాటంలాగే నేడు హైడ్రో పవర్ ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ఆదివాసీలకు అండగా ఎర్రజెండా నిలుస్తుందన్నారు. మోడీ మట్టు సిఎం జగన్ ప్రకటనలు చేస్తున్నారని, విభజన హామీలను నెరవేర్చకున్నా అడగడం లేదని విమర్శించారు. ఏపికి బిజెపి సర్కారు తీవ్ర ద్రోహం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా కష్టసుఖాల్లో అండగా నిలుస్తోన్న కమ్యూనిస్టులకు ఆదివాసీలు ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర మాట్లాడుతూ పాడేరు ఏజెన్సీకి రూ.100 కోట్లు కేటాయిస్తే పుష్కలంగా సాగునీరు అందుతుందని, ఆ పని పాలకులు చేయడం లేదని అన్నారు. యాత్రలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, ఎ.అశోక్, అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.సూర్యనారాయణ పాల్గొన్నారు.

పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణం పరిశీలన

పాడేరులో రూ.500 కోట్ల వ్యయంతో నిర్మిస్తోన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాలను వి.శ్రీనివాసరావు పరిశీలించారు. నిర్మాణంలో జాప్యానికి కారణాలను నిర్మాణ సంస్థ ఏజెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. పాడేరులో యాత్రా బృందానికి స్వాగతం పలికిన వర్కర్లు, పివిటిజిలు, కాఫీ రైతులు, కార్మికులు వారివారి సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.

రోగుల గ్రామంలో ప్రాథమిక పాఠశాల సందర్శన

పెదబయలు మండలం రోగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను వి.శ్రీనివాసరావు సందర్శించారు. పాఠశాలలో ఉన్న వసతులు పరిశీలించి, విద్యార్థులకు పద్యాలపై ప్రశ్నలు వేసి పరీక్షించారు. ఐదో తరగతి చదువుతున్న ప్రశాంత్ ప్రపంచ దేశాలు, వాటి రాజధానులు, మరొక విద్యార్థి గ్రీసీ దేశంలోని రాష్ట్రాలు, వాటి రాజధానుల గురించి చెప్పారు. సంకోచం లేకుండా సమాధానాలు చెప్పిన విద్యార్థులను ఆయన అభినందించారు. భవనాల దుస్థితిపై అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని దుయ్యబట్టారు.

రాష్ట్రంలో కరువు విలయతాండవం

వలసలు వెళ్తున్నా పట్టించుకోని ప్రభుత్వాలు : గఫూర్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గఫూర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తోందని, ఇలాంటి సమయంలో సహాయక చర్యలు చేపట్టాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎంఎం.గఫూర్ అన్నారు. సిపిఎం ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర సందర్భంగా శుక్రవారం పుట్టపర్తిలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. కరువు విలయతాండవం చేస్తుండడంతో స్థానికంగా పనులు లేక వందలాది కుటుంబాలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నాయని తెలిపారు. ఇటీవల బెంగళూరుకు వలస వెళ్తున్న 13 మంది కూలీలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు వేలాది ఎకరాలను కట్టబెడుతున్న ప్రభుత్వం... అనంతపురం సమీపంలోని కల్లూరు, పెనుకొండ, చిలమత్తూరు తదితర ప్రాంతాల్లో పేదల గుడిసెలను కూల్చివేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో హంద్రీనీవా, నగరి, గాలేరు, తెలుగు గంగ, పోలవరం తదితర ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్రప్రభుత్వం యథేచ్ఛగా అవలంభిస్తోందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొడుతోందని, మైనార్టీలు, దళితుల పట్ల దాడులు చేయిస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించేందుకు బస్సు యాత్ర చేపట్టామని, ఈ నెల 15న విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని తెలిపారు. దీనిని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ మాట్లాడుతూ, పరిశ్రమల స్థాపన కోసం సత్యసాయి జిల్లాల్లో వేలాది ఎకరాలను రైతుల నుంచి ప్రభుత్వం బలవంతంగా లాక్కొందని, నేటికీ పరిశ్రమలు ఏర్పాటు చేయలేదని, ఆ భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని 32 మండలాలనూ కరువు మండలాలుగా ప్రకటించి కరువు సహాయక పనులు విస్తృతంగా చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం కార్యాలయ భవనం సందర్శన

పుట్టపర్తిలోని సత్యసాయి ఎయిర్‌పోర్టు సమీపంలో నూతనంగా నిర్మిస్తోన్న సిపిఎం జిల్లా కార్యాలయాన్ని ప్రజారక్షణ భేరి బస్సు బృందం పరిశీలించింది. భవన నిర్మాణ పనుల గురించి రాష్ట్ర నాయకులకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్.వెంకటేష్ వివరించారు.

పబ్లిక్ నోటీసు

ICICI Bank

రిజిష్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ల్యాండ్ మార్క్, రేస్ కోర్స్ సర్కిల్ వడోదర-390007
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబై-400051

శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వీధి నం.1, బేగంపేట, తెలంగాణ-500016

దిగువ రుణగ్రహీత/లు బ్యాంక్ నుండి వారి ద్వారా రుణాల సౌకర్యాలు అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలమైనారు మరియు రుణాలు నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడినాయి. వారి చివరిగా తెలిసిన చిరునామాల మీద సెక్షన్ 13 (2) యొక్క సెక్యూరిటీజైషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద నోటీసు జారీచేయబడింది, అయినప్పటికీ ఇది తీసుకొనబడలేదు మరియు కావునా పబ్లిక్ నోటీసు ద్వారా వారు ఇక్కడ గమనించవలసిందిగా కోరుతున్నాము.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుడు/ (లోను ఖాతా నంబర్) మరియు చిరునామా	అమలుచేయబడిన సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	పంపబడిన నోటీసు తేది/నోటీసు తేది నాటికి బకాయిలు	ఎన్‌పిఎ తేది
1.	LAGTR00037713978/ ఆశా లత ఉన్నం/రమేష్ బాబు కలతోటి/ఎఆర్ నగర్/మోతదాక/గుంటూరు-522016	BALENO/ 1.2 DELTA/ AP07DV6748	09-Oct-23 Rs.1,39,537/-	17-Apr-2023
2.	LAVJW00038371042/యువరాజు గుప్తా సీమకుర్తి/దుర్గా ప్రసాద్ సీమకుర్తి/11 21 11 పూలబావి వీధి/విజయవాడ/విజయవాడ-520001	Vitara Brezza/ VDi/ AP16FL2526	09-Oct-23 Rs.4,79,656/-	16-May-2023
3.	LAVJW00040665596/ కొండా వెంకన్న/27-8 గణేష్ వీధి/గొల్లపుడి విజయవాడ/విజయవాడ-520012.	Creta/1.6 SX/ AP39BX2224	09-Oct-23 Rs.5,62,141/-	08-Feb-2023
4.	LAGTR00040879621/ శామ్‌సన్ బాబు జంపని/రత్నాకర్ జంపని/ఎఫ్ నం.209 యాగంటి రెసిడెన్సీ గుజ్జనగుండ్ల/గుంటూరు/గుంటూరు-522034	AMAZE/ 1.2 E MT-I-VTEC/ AP39CD8603	09-Oct-23 Rs. 3,07,148/-	01-Sep-2022
5.	LAVJW00040951781/ బెజవాడ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్, బెజవాడ మరియన్న ద్వారా ప్రాతినిధ్యం/8 37 సి సో మోషె శక్తి నగర్/ ఇబ్రహీంపట్నం/కృష్ణ-521456	Bolero/ Power Plus ZLX/ AP39CS3447	09-Oct-23 Rs. 5,02,659/-	13-Mar-2023
6.	LAGTR00040643202/ భార్గవ్ దేవరపు/శ్రీనివాసరావు దేవరపు/ ఎఫ్ నం.2 గీత రెసిడెన్సీ ఆఫీసర్స్ కాలనీ/3వ లైన్ గోరంట్ల గుంటూరు/ గుంటూరు-522006	VERNA/ 1.6 SX/ AP39CB0333	09-Oct-23 Rs. 3,09,278/-	28-Jun-2022
7.	SPGTR00042259314/ భార్గవ్ దేవరపు/శ్రీనివాసరావు దేవరపు/ ఎఫ్ నం.2 గీత రెసిడెన్సీ ఆఫీసర్స్ కాలనీ/3వ లైన్ గోరంట్ల గుంటూరు/ గుంటూరు-522006	VERNA/ 1.6 SX/ AP39CB0333	09-Oct-23 Rs. 58,768/-	28-Jun-2022
8.	KFNUZ00041763462/ తొమ్మండ్రు రాణి/తొమ్మండ్రు రవి కిరణ్/ హౌ.నం.5-3/ సోభనాద్రిపురం, విటిసి కొండూరుపాడు/పిట కొండూరుపాడు, బాపులపాడు/ మచిలీపట్నం-521110	415/ 415/ AP39TL6583	07-Oct-23 Rs. 3,56,934/-	06-Jul-2023

పై రుణగ్రహీత/లు మరియు వారి హామీదారులు (వర్తించబడతారు) నోటీసు యు/ఎస్. 13(2), ప్రకారం ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోపట బకాయిలు చెల్లించవలసిందిగా కోరుతున్నాము లేనియెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నోటీసు యు/ఎస్. 13(2) నిబంధనల ప్రకారం తదుపరిగా మందడగు వేయడం జరుగుతుంది.

తేది: 04 నవంబర్, 2023
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., తరపున

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

రికవరీ ఆఫీసర్-II కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

R.P. No.402 of 2019 in OA No. 473 of 2017

(1) కెనరా బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచ్, గుంటూరు వర్సెస్ M/s. శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ & ఇతరులు మధ్యనున్న ఒ.ఎ. నెం.473/2017 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19(22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ 17.03.2020 తేదీన జారీచేయబడినది & దానిని అమలుపరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.4,41,94,746/- (అక్షరాల నాలుగు కోట్ల నలభై ఒక్క లక్షల తొంభై నాలుగు వేల ఏడు వందల నలభై ఆరు రూపాయలు) తో పాటు వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు ఆర్.పి.నెం.402/2019 నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) M/s శ్రీనివాస కాటన్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: పొనగంటి శ్రీనివాసరావు, డి.నెం. 2-12-3/15/2, సిమెంట్ రోడ్, రామశాస్త్రి తోట, స్తంభాలగరువు, గుంటూరు.

(CD-2) శ్రీ పొన్నగంటి శ్రీనివాసరావు, తండ్రి: పి. గోవింద రాజులు, డి.నెం. 2-12-3/15/2, సిమెంట్ రోడ్, రామశాస్త్రి తోట, స్తంభాలగరువు, గుంటూరు.

(CD-3) శ్రీ పొన్నగంటి సామ్రాజ్యం, భర్త: పి. శ్రీనివాసరావు, డి.నెం. 2-12-3/15/2, సిమెంట్ రోడ్, రామశాస్త్రి తోట, స్తంభాలగరువు, గుంటూరు.

(3) తేది 04.04.2023 నాటికి బకాయి రూ. 12,47,29,414/- (తేది 04.04.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 06.12.2023 సా॥ 4 గం.ల వరకు　　వేలం తేది: 08.12.2023

షెడ్యూలు	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-సి	ఎ. 2.23 సెంట్లు	రూ.81,00,000/-	రూ.8,10,000/-	రూ.1,00,000	ఉ॥11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.లవరకు
షెడ్యూల్-జె	ఎ. 0.68 సెంట్లు	రూ.24,30,000/-	రూ.2,43,000/-	రూ.25,000/-	
షెడ్యూల్-కె	ఎ. 0.34 సెంట్లు	రూ.12,15,000/-	రూ.1,21,500/-	రూ.25,000/-	

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682 వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా 07.12.2023 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ కారుమంచి కుమార్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695), ఇ-మెయిల్ ఐడి:armvij@canarabank.com వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూల్ "సి": (నల్లపాడు ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం. 5353, తేది.29.06.2011): గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్ఓ, తురకపాలెం గ్రామపంచాయతీ ప్రాంతం, నల్లపాడు గ్రామం, డి.నెం. 674 (ఎ. 0.90 సెంట్లు విస్తీర్ణం) మరియు నల్లపాడు డి.నెం. 682/B (ఎ. 1.33 సెంట్లు విస్తీర్ణం) కలిపి మొత్తం ఎ. 2.23 సెంట్లు వ్యవసాయ భూమి. డి.నెం. 674 (ఎ. 0.90 సెంట్లు విస్తీర్ణం) యొక్క హద్దులు: తూర్పు : డొంక, దక్షిణం: డి.రామబ్రహ్మం గారి భూమి, పడమర: బవిరెడ్డి హనుమంతరావు భూమి, ఉత్తరం: ఆయులం రమణయ్యకు చెందిన భూమి. డి.నెం. 682/B (ఎ. 1.33 సెంట్లు విస్తీర్ణం) హద్దులు. తూర్పు: దబ్బూరి వెంకటేశ్వర్లుకు చెందిన భూమి, దక్షిణం: ఆయులం బుచ్చయ్యకు చెందిన భూమి, పశ్చిమం: పొన్నగంటి వెంకటేశ్వర్లుకు చెందిన భూమి, ఉత్తరం: చెరువు సరిహద్దు.

షెడ్యూల్ "జె": (నల్లపాడు ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం. 11565, తేది.15.12.2011): గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్ఓ, తురకపాలెం గ్రామపంచాయతీ ప్రాంతం, నల్లపాడు గ్రామం, డి.నెం. 700 నందు ఎ. 0.68 సెంట్లు విస్తీర్ణం భూమి. హద్దులు: తూర్పు: పొన్నగంటి సామ్రాజ్యం యొక్క భూమి, దక్షిణం: పొన్నగంటి చిన పుల్లయ్య తదితరుల భూమి, పశ్చిమం: పొన్నగంటి వెంకటేశ్వర్లు భూమి, ఉత్తరం: మిగతా మన భూమి.

షెడ్యూల్ "కె": (నల్లపాడు ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం. 5622, తేది.08.08.2011): గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్ఓ, తురకపాలెం గ్రామపంచాయతీ ప్రాంతం, నల్లపాడు గ్రామం, డి.నెం. 699 నందు ఎ. 0.34 సెంట్లు విస్తీర్ణం భూమి హద్దులు: తూర్పు: దబ్బూరి వెంకటేశ్వర్లుకు చెందిన భూమి, దక్షిణం: పొన్నగంటి కృష్ణారావు భూమి, పశ్చిమం: ఆయులం ఈశ్వరమ్మ యొక్క భూమి, ఉత్తరం: చెరువు సరిహద్దు.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.18-10-2023 న జారీచేయడమైనది)

సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

IN THE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE BANGALORE RURAL DISTRICT AT BANGALORE

O.S. No. 1256/2019

BETWEEN: Sri T. NAGARAJA REDDY, aged about 56 years, S/o. Late Thimmarayappa, Residing at Nallurahalli Village, Krishnarajapuram Hobli, Bangalore East Taluk, Bangalore. ... **PLAINTIFF**

AND: Sri T. RAJENDRA, aged about 61 years, S/o late T. Thimmarayappa, R/at 1st 'A' Cross, Borewell Road, Nallurahalli Village, White Field Post, K.R. Puram Hobli, Bangalore East Taluk, Bangalore-560 066. and others ... **DEFENDANTS**

NOTICE TO PROPOSED DEFENDANT No. 40

Sri Guntur Raja Ramesh, aged about 39 years, S/o. Subba Rao, R/at No.2-104, Nuttaki, Guntur, Andra Pradesh-522303.

WHEREAS the plaintiff had filed the above suit seeking decree for partition and separate possession of his legitimate share against the defendants in respect of the suit schedule property. You have been made as proposed defendant-40 in the above case. You are hereby summoned to appear in the aforesaid court either in person or by pleader on the next date of hearing on **14/12/2023** at **11:00 A.M** to answer the case of the plaintiff, failing which the above suit will be decided in your absence.

SCHEDULE PROPERTY

All that piece and parcel of the property bearing Sy. No. 90/1 measuring 10.49 Guntas including 4.33 guntas Karab out of 1 acre 23 guntas including 26 Guntas Karab, situated at Nallurahalli Village, K.R. Puram Hobli, Bangalore East Taluk and bounded on the: **East by:** Property belongs to Bellandur Abbaiah Reddy, **West by:** Property belongs to Gowaramma, **North by:** Government Tank area, **South by**: Government Property.

Given under my hand and seal of the court on this 02/11/2023

By order of the Court, Chief Ministerial Officer, Senior Civil Judge's Court, Bangalore Rural District. Bangalore.

కక్ష సాధింపుల్లో భాగమే తప్పుడు కేసులు

• టిడిపి నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమ పార్టీ నేతలపై పెడుతున్న తప్పుడు కేసులన్నీ జగన్ రాజకీయ కుట్రలు, కక్ష సాధింపుల్లో భాగమేనని టిడిపి నేతలు విమర్శించారు. ముఖ్యమంత్రి చేష్టలపై తక్షణమే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని గవర్నరును డిమాండ్ చేశారు. టిడిపి కార్యాలయంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు, బోండా ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. తమ పార్టీ అధినేత చంద్రబాబుతోపాటు నాయకులపై నాలుగేళ్లలో పెట్టిన తప్పుడు కేసుల్లో ప్రభుత్వం ఛార్జ్‌షీట్ వేసిందా? అని ప్రశ్నించారు. కక్ష సాధింపులో భాగంగా పెడుతున్న కేసులు కాబట్టే ఛార్జ్‌షీట్లు వేయడం లేదని విమర్శించారు. జగన్ సాగిస్తున్న ఇసుక, మద్యం, భూ దోపిడీలపై సిబిఐ విచారణ కోరే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. అధికారం కోల్పోయిన మరుక్షణమే జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. జగన్ కేసుల విచారణ నత్తనడక కంటే దారుణంగా సాగుతోందనే ప్రశ్నకు సమాధానం న్యాయస్థానాలు చెబుతాయా? కేంద్ర ప్రభుత్వం చెబుతుందా? ప్రధాన మంత్రి సమాధానం చెబుతారా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో నిజాయతీగా గెలిచే సత్తా లేకనే జగన్ కుట్ర రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి కెఎస్ జవహర్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు.

'కృష్ణా జలాల' అన్యాయంపై నోరెత్తని సిఎం : విజయ్‌కుమార్

కృష్ణా జలాల వినియోగం పున:సమీక్షతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై జగన్ ఎందుకు నోరెత్తడం లేదని టిడిపి అధికార ప్రతినిధి ఎన్ విజయ్‌కుమార్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ప్రతిపక్షనేతగా జలదీక్షలు చేసిన జగన్, ముఖ్యమంత్రిగా మౌనంగా ఉండటం ఎవరి ప్రయోజనాలు కోసమని అన్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఎదుట కృష్ణా జలాల కేటాయింపులపై జరిగే విచారణలో రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలన్నారు.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదు కార్యాలయం చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గనపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013
శాఖ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

స్థిరాస్తి అమ్మకం కోసం విక్రయ నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) క్రింద)

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) నిబంధనలను చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారుసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వడింది. టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం చేసుకున్నారు. **దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి 21.11.2023న "ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది"** ఆధారంగా విక్రయించబడతాయి. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఇ -వేలం 21.11.2023న మ. 2గం.లకు. ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌ను కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను **టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ అధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లేరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద 20.11.2023, సా.5గం.ల లోపు సమర్పించాలి.**

క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

క్ర. సం	లోన్ ఎకౌంట్ నెం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/ హామీదారు(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	ఎర్నెస్ట్ మొత్తం	స్వాధీనతా విధానం
1.	9791082	శ్రీమతి. శ్రీరామ్ నీరజ, శ్రీ.వెంకట రత్నాకర్ శ్రీరామ్,	రూ. 1,15,26,949/- (ఒక కోటీ పదిహేను లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే)	రూ. 1,15,00,000/- (ఒక కోటీ పదిహేను లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 11,50,000/- (పదకొండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి యొక్క వివరణ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ టౌన్, విద్యాధరపురం వద్ద శ్రీమతి. శ్రీరామ్ నీరజ పేరు మీద ఉన్న రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.11750/2016 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ రెసిడెన్షియల్ సైట్ విస్తీర్ణం 320.34 చ.గ.లు. లేదా 267.84 చ.మీ.లు.తో కలిపి ఆర్.ఎస్.నం.20/1 లో నిర్మాణాలతో అన్నీ సౌలభ్య హక్కులు. బేరింగ్ ప్లాట్ నం.105ఎ మరియు క్రింది విధమైన **హద్దులు : తూర్పు:** ఆర్.ఎస్.నం.19 లో యదనపుడి గోవర్ధనరావు ఆస్తి, **పడమర**: రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నం.104 లో ఆస్తి, **దక్షిణం:** ప్లాట్ నం.116 లో ఆస్తి.

వేలం వద్ద, సాధారణ ప్రజలు వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలు చేయుటకు అహ్వానించడమైనది

రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) ఈ నోటీసు ప్రచురించిన 15 రోజులలోపు మొత్తం బకాయిలను తదుపరి వడ్డీతో చెల్లించడానికి ఇక్కడ చివరి అవకాశం ఇవ్వబడింది. లేని పక్షంలో స్థిరాస్తి షెడ్యూల్ ప్రకారం విక్రయించబడుతుంది. పైన పేర్కొన్న విధంగా చెల్లించాల్సిన మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకపు ఖర్చుతో సహా) పైన పేర్కొన్న మొత్తాన్ని 'అధీకృత ఆఫీసర్‌కు టెండర్ చేస్తే ఇ వేలం నిలిపివేయబడుతుంది లేదా అటువంటి సురక్షితమైన రుణం, వడ్డీ మరియు ఖర్చులు చెల్లించినట్లు ఇ-వేలం తేదీకి ముందే అతని సంతృప్తికి రుజువు ఇచ్చినట్లయితే.

ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ అమ్మకానికి సంబంధించి ఏ విధమైన విధిని కలిగి ఉన్నా, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వేలం వేయాలి, అమ్మిన ప్రవచనంలో ఆసక్తిని సంపాదించడానికి కొనుగోలుదారుడు ప్రయత్నిస్తాడు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో సూచించిన షరతులకు లోబడి ఉండవలెను మరియు తదుపరి షరతులు అనుసరించవలెను: ఇ-వేలం 21.11.2023న మ.2.00గం.ల నుండి 3.00గం.ల మధ్యన ప్రతి 10 నిమిషాల పొడగింపుతో పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా జరుగుతుంది.

నియమాలు మరియు నిబంధనలు: 1) దిగువ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా పేర్కొన్నట్లుగా క్రింది సంతకందారునికి ఉన్నంత సమాచారం మేరకు సరైనవి, కాని క్రింది సంతకందారుడు ఈ ప్రొక్లేమేషన్‌లో ఏదేని పొరపాటు, మిస్‌స్టేట్‌మెంట్ లేదా లోపానికి సమాధానం ఇవ్వరు. మొత్తం బిడ్ లేదా బిడ్డరుదారుకు ఏదేని వివాదాలు తలెత్తితే, ఆ లాట్‌మళ్లీఒకసారి వేలం కొరకు ఉంచబడును. **2)** ఆస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు. **3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేల రూపాయలు) 4)** ఆస్తి కొనుగోలు కోసం సమర్పించిన అన్ని బిడ్‌లు పైన పేర్కొన్న విధంగా ఎర్నెస్ట్ మనీతో పాటు **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** కి అనుకూలంగా ఉండే డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అందించబడతాయి. చెల్లించవలసిన శాఖ చిరునామా: ఎన్ఈఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్/ ఐఎమ్‌పిఎస్ ద్వారా ఇఎమ్‌డి కోసం, దయచేసి ఆధీకృత అధికారిని సంప్రదించండి. వేలం సఫలీకృతంకాని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగిఇవ్వబడును. **5)** అధికృతగల బిడ్డరుదారు బిడ్‌కు చట్టపరంగా అర్హతపొందినగా అన్నివిధాలా కల్పించిన ఏదేని లాట్ కొనుగోలుదారుగా ప్రకటించబడతారు మరియు తదుపరిగా అతని ద్వారా బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే తక్కువగా ఉండరాదు. ఆఫర్‌చేసిన ధర సరిగాలేనట్లుగా స్పష్టంగా కనిపిస్తే అత్యధిక బిడ్ యొక్క క్షిణత అనుమతించుట అధీకృత అధికారి యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. **6)** రికార్డు అయిన కారణాల కొరకు అమ్మకంను వాయిదా వేయుట/నిలుపివేయుట అనునది 'అధీకృత అధికారి' యొక్క విచక్షణ మేరకు ఉంటుంది. **7)** ఆస్తి యొక్క తనిఖీ **08.11.2023న ఉ.11 గం.ల నుండి సా.5.00గం.ల మధ్యలో** చేపట్టవచ్చును. **8)** కొనుగోలుదారుగా ప్రకటించబడు వ్యక్తి, సదరు డిక్లేరేషన్ తరువాత వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్‌లో ఇరవై ఐదు శాతంను 24 గం.లలోపు **'అధీకృత అధికారి'**కి డిపాజిట్ చేయవలెను మరియు సదరు డిపాజిట్ విషయంలో విఫలమైన యెడల, ఆస్తి వెంటనే ప్రైవేట్ ట్రీటీ ద్వారా తాజా వేలం/అమ్మకానికి ఉంచబడుతుంది. **9)** పై విధంగా చేసిన ప్రారంభ డిపాజిట్ విషయంలో, కొనుగోలు యొక్క మిగిలిన మొత్తంను అస్తి అమ్మకం నిర్ధారణ తేది నుండి 15వ రోజున లేదా ఆలోగా అధీకృత అధికారి కొనుగోలుదారు చెల్లించవలెను, లేదా ఒకవేళ 15వ రోజు ఆదివారం లేదా ఇతర సెలవు రోజువస్తే, 15వ రోజు తరువాత మొదటి రోజున చెల్లించవలెను. **10)** పైన పేర్కొన్న సమయంలో ఏదైన విఫలం చెందితే, ప్రైవేట్ ట్రీటి ద్వారా ఆస్థిని తాజాగా వేలం/విక్రయం జరుపబడును. డిపాజిట్ **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** ద్వారా ఇఎండి సహా వదులుకోవాల్సి ఉంటుంది మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్థి దావాలు కోల్పోవలసి ఉంటుంది. **11)** ఆస్తికి సంబంధించిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి తెలిసినంత వరకు ఏదేని రుణాభారాలు వివరాలు: నిల్. ఆస్తికి పెట్టబడిన క్లెయింలు ఏవేని ఉన్నట్లయితే మరియు దీని స్వభావం మరియు విలువపై కలిగియున్న ఏదేని ఇతర తెలిసిన వివరాలు : లేవు. పైవి కాక ఇతరములు ఏవీలేవు. **12) ఏదైనా ఇతర వివరాల కోసం లేదా ఇ-వేలం పై ఆన్ లైన్ శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్., చిరునామా: సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 3వ అంతస్తు, ప్లాట్ నం.68, సెక్టార్-44, గోర్గావ్, హర్యాణా-122003, మొబైల్: 8866682937 మరియు ఫోన్: 7291981124 /1125 /1126** gujarat@c1india.com / support@bankeauctions.com లేదా మనీష్ బన్సాల్, ఇ వెంయిల్ ఐడి: Manish.bansal@tatacapital.com ని సంప్రదించవచ్చు. ఆధీకృత అధికారి ఫోన్ నెం. 8588983696, దయచేసి మీ ప్రశ్నను వాట్సప్ నెం. 9999078669 లో పంపండి. **13)** 1% టిడిఎస్ వర్తింబడును మరియు గరిష్టంగా ప్రకటించిన బిడ్ మొత్తం మీద అత్యధిక బిడ్డర్ ద్వారా చెల్లించబడుతుంది. యజమాని/రుణగ్రహీత(లు) యొక్క పాన్‌లో అత్యధిక బిడ్డర్ ద్వారా పేమెంట్ చెల్లించాల్సిన అవసరం ఉంటుంది మరియు ఒక చలాన్ కాపీ మా కంపెనీకి దాఖలు చేయాల్సి ఉంటుంది. 14) పై **వివరాలకు సెక్యూర్డ్ క్రెడిటార్'స్ వెబ్‌సైట్ http://surl.li/mrnij లో పొందుపరిచిన క్రింది లింక్‌ను చూడవచ్చు.**

15. దయచేసి https://www.tatacapital.com/property-disposal.html లింక్‌ని కూడా సందర్శించండి.

దయచేసి గమనించండి టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ ఈ ఆస్తి అమ్మకం/ వేలం కోసం పేర్కొన్న వేలం భాగస్వామితో పాటు ఏ బ్రోకర్/ఏజెంట్‌ను నిమగ్నం చేయలేదు. ఆసక్తి ఉన్న పార్టీలు ఈ విషయంలో అన్ని సందేహాలు మరియు విచారణల కోసం దిగువ సంతకం చేసిన ఆధీకృత అధికారిని మాత్రమే సంప్రదించాలి.

ప్రదేశం: విజయవాడ
తేది: 04.11.2023

సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

సంపాదకీయం

బిజెపి దొంగాటకం

ఎన్నికల ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమించిన ఎలక్టొరల్ బాండ్ల విధానాన్ని సమర్థించుకోడానికి సుప్రీం కోర్టులో మోడీ ప్రభుత్వం చేసిన వాదనలు ప్రజల పట్ల దాని జవాబుదారీ రాహిత్యానికి అద్దం పడుతున్నాయి. ఎలక్టొరల్ బాండ్ల విధానం పారదర్శకతతో కూడుకున్నదని ఒక వైపు చెబుతూనే మరో వైపు ఆ బాండ్లను ఇచ్చిన వారి పేర్లను తెలుసుకునే హక్కు ప్రజలకు కానీ, ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు కానీ లేదని ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ వినిపించిన వాదనలో హేతుబద్ధత కొంచెం కూడా కనిపించడం లేదు. రాజకీయ పార్టీలు విరాళాలు స్వీకరించే విధానం దోషరహితంగా ఉండాలని సాక్షాత్తూ సర్వోన్నత న్యాయస్థానమే వ్యాఖ్యానించిందంటే ప్రస్తుత ఎన్నికల బాండ్ల వ్యవస్థ ఎంత లోపభూయిష్టంగా ఉందో అర్థమవుతోంది. ఆశ్రిత పెట్టుబడిదారీ వ్యవస్థలో క్విడ్ ప్రోకోకు సాధనంగానే బిజెపి దీనిని తీసుకొచ్చిందనేది నిర్వివాదాంశం. ఎలక్టొరల్ డెమొక్రసీలో పోటీ చేసే రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సమాన అవకాశాలు లభించేలా చూడాల్సిన ఎన్నికల సంఘానికి ఈ ఎలక్టొరల్ బాండ్లపై ఎలాంటి నియంత్రణ కానీ, పర్యవేక్షణ కానీ లేకుండా చేయడం ఈ బాండ్ల విధానంలోని మరో పెద్ద లోపం. నల్లధనాన్ని, విదేశీ కంపెనీలతో కుదుర్చుకునే డీల్స్‌లో ముడుపులు ఎలక్టొరల్ బాండ్ల రూపంలో అధికార పార్టీకి అందేలా చూసుకోవచ్చు. ఈ విరాళాల గురించి సమాచార హక్కు చట్టం కింద తెలుసుకునే హక్కును కూడా నిరాకరిస్తుంది. లొసుగుల పుట్ట అయిన ఈ విధానంలో పారదర్శకత ఉందని ప్రభుత్వం చెప్పడం ఈ శతాబ్దంలోనే అతిపెద్ద జోక్! ఆరేళ్ల క్రితం ఎలక్టొరల్ బాండ్ల విధానాన్ని ప్రభుత్వం ఆమోదించుకున్న తీరు అత్యంత వివాదాస్పదమైంది. కీలకమైన ఈ బిల్లును లోక్‌సభలో తనకు ఉన్న మెజార్టీతో ఆమోదించుకున్న మోడీ ప్రభుత్వం, రాజ్య సభలో తనకు మెజార్టీ లేనందున ఆర్థిక బిల్లు పేరుతో ఎగువ సభకు పంపకుండా నేరుగా రాష్ట్రపతి ఆమోదానికి పంపింది. ఎలక్టొరల్ బాండ్ల చట్టబద్ధతను ప్రశ్నిస్తూ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్), సిపిఐ(ఎం), మరికొందరు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం రాజకీయ పార్టీలకు ఎలక్టొరల్ బాండ్ల ద్వారా వచ్చిన విరాళాల పూర్తి వివరాలను రెండు వారాల్లోగా తనకు అందజేయాలని ఆదేశించింది.

ఎలక్టొరల్ బాండ్ల విధానాన్ని ప్రవేశపెట్టిన తరువాత మొదటి విడతలో 95 శాతం విరాళాలు బిజెపికే దక్కాయి. ఏ పార్టీకి ఎవరు ఎంత విరాళం ఇచ్చారో పేర్లు బయటికి వెల్లడి కావు. కానీ, అధికారంలో ఉన్న పార్టీకి ఈ విరాళాల డేటా మొత్తం అందుబాటులో ఉంటుంది. మిగతా ఏ రాజకీయ పార్టీకి ఆ వివరాలు తెలిసే అవకాశమే లేదు. కాబట్టి ప్రతిపక్షాలకు బాండ్లు ఇచ్చే వ్యక్తులను, సంస్థలను టార్గెట్‌గా పెట్టుకుని ఇడి, ఐటి వంటి వాటిని ఉసిగొలిపేందుకు అధికార పార్టీకి అవకాశమిస్తుంది. గత ఆరేళ్ల అనుభవం దీనినే రుజువుచేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇదే అంశాన్ని సూటిగా అడిగేసరికి ప్రభుత్వం బిక్కమొగం వేసింది. ఎడిఆర్ బయటపెట్టిన వివరాల ప్రకారం 2017 - 22 మధ్య రూ.9208 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లు అమ్ముడైతే- అందులో సగం కన్నా ఎక్కువ రూ.5271 కోట్లు (57 శాతం) బిజెపి ఖాతాలోకి చేరాయి. రెండోస్థానంలో ఉన్న కాంగ్రెస్‌కు అందిన విరాళాలు రూ.952 కోట్లు మాత్రమే! మిగతా మొత్తంలో కొంత కొంత దేశంలోని వివిధ ప్రాంతీయ పార్టీలకు చేరింది.

తొమ్మిదేళ్ల పాలనలో బిజెపి కార్పొరేట్లకు అనేక రూపాల్లో లబ్ధిని చేకూర్చి పెట్టింది. రుణాలను మాఫీ చేసి, రాయితీలను పెంచి, ప్రభుత్వ ఆస్తులను ఉదారంగా ధారాదత్తం చేసి ... శత కోటి సంపన్నుల సేవలో సంపూర్ణంగా తరించిపోయింది. బిజెపికి అత్యధిక విరాళాలు అందడానికి ఇదొక ముఖ్య కారణం. కోవిడ్ సమయంలో పిఎం కేర్ పేరిట సేకరించిన కోట్లాది రూపాయల విరాళాల విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం ఇలాంటి దాపరికాన్నే పాటించింది.

తరచూ నీతిసూత్రాలు వినిపించే బిజెపి...విరాళాల అంశంలో పారదర్శకత పాటించటానికి ఎందుకు భయపడుతోంది? తన నిధుల మూలాలు తెలిస్తే-ఆశ్రిత పెట్టుబడిదారులతో తన గాఢానుబంధం బయటపడుతుందనే బెరుకు కావొచ్చు. 2019 ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టటానికి, అభ్యర్థులను వశపర్చుకోవటానికి, రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఈ బాండ్లను అది ఒక సాధనంగా వాడుకుంది. ఇప్పుడు కూడా అదే పని చేస్తోంది. దానికి దోహదపడే విధంగా రాజ్యాంగ సంస్థలను, విధివిధానాలనూ పునర్నిర్మిస్తోంది. విరాళాలపై పారదర్శకత పాటించకుండా, దాపరికమే తన విధానంగా ప్రవర్తించటం బిజెపి దివాళాకోరు తనానికి, నీతిరాహిత్యానికి ఒక గట్టి ఆనవాలు. ఈ ధోరణి ప్రజాస్వామ్య విలువలకు పెను సవాలు.

మహనీయుల మాట



అసమర్థులకు అవరోధాలుగా కన్పించేవి సమర్థులకు అవకాశాలుగా కన్పిస్తాయి.

- రవీంద్రనాథ్ టాగూర్, విశ్వకవి.

Rabindranath Tagore

అభిప్రాయం

సమ్మిళిత వృద్ధిలో వికలాంగుల భాగస్వామ్యం!

భారతదేశ జనాభాలో సుమారు 2 శాతం మంది వికలాంగులు ఉన్నట్లు తెలుస్తోంది. దేశ సమ్మిళిత అభివృద్ధిలో వీరి పాత్ర సముచితంగా ఉండాలని పలు నివేదికలు చెబుతున్నాయి. చిన్న చిన్న లోపాలు, అంగవైకల్యం ఉన్నంత మాత్రాన వీరి పట్ల ఎవరూ వివక్షత చూపరాదు. పైగా వివక్షతో వ్యవహరించడం నేరమని కూడా గ్రహించాలి. అంతదాకా ఎందుకు! ఇటీవల చైనాలో జరిగిన పారా ఆసియన్ క్రీడలలో తమ క్రీడా నైపుణ్యాలు, సామర్థ్యాల ద్వారా మన దేశానికి 111 పతకాలు సాధించి దేశ గౌరవాన్ని ఇనుమడింపచేశారు. దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటారు.

దేశ ఆర్థికాభివృద్ధికి కేంద్రాలైన పరిశ్రమలు, కార్యాలయాలు, ఉద్యోగ ఉపాధి కేంద్రాలలో వీరికి అవకాశాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. మొత్తం వికలాంగులలో కేవలం 36 శాతం మాత్రమే పనిలో భాగస్వాములుగా వున్నారు. ఈ 36 శాతంలో పురుషులు 47 శాతం కాగా, మహిళలు కేవలం 23 శాతంగా ఉన్నారు. ఇక్కడ కూడా లింగ వివక్షత స్పష్టంగా కనిపిస్తుంది. అంతేకాకుండా వికాలంగులల్లో గ్రామీణ ప్రాంతాలలో 25 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతుండగా, పట్టణ ప్రాంతాల్లో కేవలం 16 శాతం మంది మాత్రమే ఉపాధి అవకాశాలు పొందుతున్నారని నివేదికలు చెబుతున్నాయి.

కార్పొరేట్/ప్రైవేటు రంగంలో వికలాంగులకు సరైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటం లేదు. ప్రతీ 100 మంది వికలాంగులలో నలుగురు ప్రభుత్వ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతుండగా, కార్పోరేట్ రంగంలో కేవలం 1 శాతానికి మాత్రమే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించటం అత్యంత బాధాకరమైన విషయం. భారతదేశంలో వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం "రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజబిలిటీస్ యాక్ట్-2016" ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ప్రైవేటు రంగంలో, సమాజంలో వీరికి సరైన సదుపాయాలు అందుబాటులోకి రాలేదు. అవిద్య, నైపుణ్యాల లేమి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో వెనుకబాటుతనం, చిన్నచూపు, వివక్షత వంటి కారణాల వల్ల వికలాంగులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చు కోలేకపోతున్నారని 'ఆక్స్‌ఫామ్-2019' నివేదిక తెలుపుతోంది.

వీరికి పని ప్రదేశాలు అందుబాటులో లేకపోవడం, రవాణా సౌకర్యాలు లేకపోవడంతో కార్మికశక్తిలో భాగం కాలేకపోతున్నారు. కార్పోరేట్ వ్యక్తులు తమ కంపెనీల సి.యస్.ఆర్ నిధులు కూడా సరిగ్గా ప్రాధాన్యతా క్రమంలో ఖర్చు చేయటం లేదు. వీరికి విద్యా సౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. మరి భవిష్యత్తులో మన దేశాన్ని మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందిస్తామని ప్రధాని నరేంద్ర మోడీ అండ్ కో గొప్పగా చెప్పుకోవడాన్ని ఏవిధంగా చూడాలి? దేశంలో రెండు శాతంగా ఉన్న వికలాంగుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా చదువుతో పాటు నైపుణ్యాలు అభివృద్ధికి శిక్షణ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ రంగంలో లాగా ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ అమలు జరిగేలా చూడాలి. బడ్జెట్లో వీరికి నిధుల కేటాయింపులు పెంచాలి. స్టార్టప్, చిన్న పరిశ్రమలు స్థాపనలో వీరికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఒకేషనల్ కోర్సులు అందుబాటులోకి తేవాలి. వీరికి అనుకూలంగా పని గంటలు ఏర్పాటు చేయాలి. చట్టాలు సక్రమంగా అమలు చేయాలి. మీడియా, సమాజం కూడా వికలాంగులకు బాసటగా నిలవాలి. దేశ కార్మిక శక్తిలో వికలాంగులకు సముచిత స్థానం కల్పించటం ద్వారానే సమ్మిళిత అభివృద్ధి మరింత మెరుగు పడుతుంది.

- ఐ.పి.రావు,
సెల్ : 6305682733

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి.
పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

బొత్స గారూ... డిఎస్‌సి ఎప్పుడు...?

విశ్లేషణ

కె.ఎస్.లక్ష్మణరావు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి 1990 నుండి రెగ్యులర్‌గా డిఎస్‌సి పరీక్ష నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 2008లో డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో 52 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డిఎస్‌సి నిర్వహించారు. రాష్ట్ర విభజన తరువాత గత ప్రభుత్వం 2018లో 7 వేల పోస్టులతో డిఎస్‌సి పరీక్ష నిర్వహించింది. 2019 మే లో అధికారంలోకి వచ్చిన వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ఇంతవరకు ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. ఇది శోచనయమైన అంశం. అందువలన డిఎస్‌సి నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారని విద్యామంత్రి బొత్స సత్యనారాయణను నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

30 వేల ఉపాధ్యాయ ఖాళీలు

రాష్ట్రంలో ఉపాధ్యాయ ఖాళీలపై ఇటీవల శాసన మండలిలో పి.డి.ఎఫ్, ఇతర శాసనమండలి సభ్యులు ప్రశ్నలు అడిగిన సందర్భంగా 8,366 ఖాళీలు ఉన్నాయని... విద్యామంత్రి బొత్స జిల్లాల వారీగా ఒక పట్టిక అందచేశారు. కానీ రాష్ట్రంలో 1,83,235 మంది ఉపాధ్యాయులు వుండాల్సి వుండగా 1,63,000 మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ఈ ఖాళీలతో పాటు మున్సిపల్ పాఠశాలలు, మోడల్ స్కూళ్ళు, బి.సి రెసిడెన్షియల్ స్కూళ్ళు, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు... మొదలగు వాటిలో వేలాదిగా ఖాళీలు ఉన్నాయి. రెసిడెన్షియల్ పాఠశాలల్లో రెగ్యులర్ ఉపాధ్యాయులు లేక గెస్ట్ ఫ్యాకల్టీ, పార్ట్ టైం ఉపాధ్యాయులతో క్లాసులు జరుగుతున్నాయి. మొత్తం ఖాళీలు చూస్తే 30 వేలకు పైగా ఉంటాయి. అందువలన 30 వేలకు పైగా పోస్టులతో డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

నిరుద్యోగ అభ్యర్థుల ఆవేదన

రాష్ట్రంలో బిఇడి/డిఇడి పూర్తి చేసిన అభ్యర్థులు ఐదు లక్షలకు పైగా ఉన్నారు. వారు ఎంతో ఆశగా, ఆత్రుతగా డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. 'టెట్' పరీక్షలో ఇప్పటికే అర్హత సాధించిన అభ్యర్థులు మూడు లక్షలకు పైగా ఉన్నారు. అవనిగడ్డ, కర్నూలు, విజయనగరం తదితర ప్రాంతాలలో గత నాలుగేళ్లుగా డిఎస్‌సి కోసం ఎదురుచూస్తు, కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులు వేల సంఖ్యలో ఉన్నారు. పేదలు, గ్రామీణ ప్రాంత అభ్యర్థులు ఎక్కువగా డిఎస్‌సికి సన్నద్ధం అవుతున్నారు. వారందరూ ఇప్పటికే కోచింగ్ కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

జీవో నెం.117 - రేషనలైజేషన్

పాఠశాల విద్యాశాఖ జీవో నెం.117 ద్వారా ఉపాధ్యాయుల రేషనలైజేషన్ చేపట్టింది. ఈ జీవో పాఠశాల విద్యకు 'ఉరితాడు'గా మారింది. రేషనలైజేషన్ ద్వారా ఉపాధ్యాయుల

డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయటం కేవలం నియామకాల కోసమే కాదు. అది ఒక రాజకీయ అంశం కూడా. ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోతే గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నిరుద్యోగ అభ్యర్థులు, వారి కుటుంబాలు ప్రభుత్వాన్ని నిలదీస్తాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనంతపురం, కర్నూలు వంటి ఆర్థికంగా వెనుకబడిన జిల్లాలలో ఉపాధ్యాయ ఉద్యోగం పొందటం కుటుంబాలకు ఒక గౌరవంగా భావిస్తారు. రాష్ట్ర విద్యామంత్రి బొత్స సత్యనారాయణ విజయనగరం జిల్లాకు చెందినవారు. వారు విశాల హృదయంతో ఆలోచించి 30 వేలకు పైగా ఖాళీలతో డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాము.

పోస్టులు తగ్గించడం, విపరీతంగా పోస్టులు అదనంగా వున్నట్టు తేల్చుతారు. వీటిని సర్దుబాటు చేస్తారు. ఈ జీవో ద్వారా పని భారాన్ని కూడా విపరీతంగా పెంచారు. హైస్కూళ్లలో ఇంగ్లీషు మీడియం ఒకటే కొనసాగించటంతో, 'తెలుగు మీడియం' లేకపోవడంతో కొన్ని పోస్టులు రద్దయ్యాయి. పిల్లలు ఉన్న చోట ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్న చోట తగినంత మంది పిల్లలు లేకపోవటం వలన రేషనలైజేషన్ చేస్తున్నామని చెబుతున్నారు. కాని ఆచరణలో అనేక చోట్ల ఉపాధ్యాయులు లేక పాఠశాలలు విశ్వసనీయతను కోల్పోవటం చూస్తున్నాము. జీవో నెం. 117పై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి జీవోను రద్దు చేయాల్సిన అవసరమున్నది. ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు నాలుగు లక్షలకు పైగా తగ్గారని గణాంకాలు తెలియజేస్తున్నాయి. దీనికి ప్రభుత్వం అనుసరించిన అసంబద్ధ విధానాలే కారణం.

3,4,5 తరగతుల తరలింపు

ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఏ మాత్రం హేతుబద్ధత లేని అసమంజసమైన నిర్ణయం చేసింది. మూడు కిలోమీటర్ల లోపు ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను హైస్కూల్‌కు తరలించాలనే నిర్ణయం ప్రాథమిక పాఠశాలలకు ఉరితాడుగా మారింది. ఒక కిలో మీటరు లోపు ఉన్న ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరగతుల విద్యార్థులను హైస్కూళ్లకు తరలించారు. దీనిని తల్లిదండ్రులు తీవ్ర స్థాయిలో వ్యతిరేకించారు. ఈ నిర్ణయం జాతీయ విద్యా హక్కు చట్టానికి పూర్తి విరుద్ధం. ప్రాథమిక పాఠశాల అంటే జాతీయ విద్యా హామీ చట్టం ప్రకారం 1-5 తరగతులుగాని లేక 1-8 తరగతులు గాని ఉండాలి. ప్రభుత్వ నిర్ణయం వలన వేలాది పాఠశాలల్లో 1, 2 తరగతులు మాత్రమే మిగిలాయి. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో 12 వేలకు పైగా పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీలు 3,4,5 తరగతుల తరలింపుకు వ్యతిరేకంగా గత సంవత్సరం జులైలో 'బడి కోసం బస్సు యాత్ర' నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సందర్భంగా తమ ఆవేదన వ్యక్తం చేశారు. 3,4,5 తరగతులకు హైస్కూల్‌లో సబ్జెక్ట్ ఉపాధ్యాయులుతో బోధిస్తామని చెబుతున్నారు. కాని 3,4,5 తరగతుల విద్యార్థులకు సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులు మాత్రమే బోధించాలని నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ తెలుపుతున్నది. తరగతుల తరలింపు వలన విద్యార్థులు సంఖ్య బాగా తగ్గింది.

'సాల్ట్' ఒప్పందం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుతో 'సాల్ట్' ఒప్పందం కుదుర్చుకున్నది. దీనికి ప్రపంచ బ్యాంకు సుమారు రెండు వేల కోట్ల ఉపాధ్యాయుల శిక్షణ, తదితర అంశాలను అందజేస్తున్నది. ఒప్పందం ప్రకారం నిబంధనలలో విద్యారంగంలో టెక్నాలజీ పాత్ర పెంచాలని, మానవ వనరుల పాత్ర తగ్గించాలని పేర్కొన్నది. టెక్నాలజీని మనం వ్యతిరేకించటంలేదు. కాని టెక్నాలజీ ఉపాధ్యాయులకు సహాయకంగా ఉండాలి తప్పితే, ప్రత్యామ్నాయం కాదు. ఇటీవల యునెస్కో తన నివేదికలో కరోనా అనంతరం విద్యారంగంలో టెక్నాలజీ వినియోగం పెరిగిందని, కాని టెక్నాలజీ ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదని స్పష్టంగా చెప్పింది. 'బైజూస్' కంటెంట్ విద్యార్థులకు ఉపయోగకరంగా లేదని అనేక మంది నిపుణులైన ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. ఉపాధ్యాయులకు అర్థవంతమైన శిక్షణ ఇచ్చి వారి ద్వారా టెక్నాలజీని ఉపయోగంలోకి తేవాలి. అంతేగాని టీచర్ల సంఖ్య తగ్గించరాదు.

డిఎస్‌సి నోటిఫికేషన్ రాజకీయ అంశం కూడా

డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయటం కేవలం నియామకాల కోసమే కాదు. అది ఒక రాజకీయ అంశం కూడా. ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోతే గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నిరుద్యోగ అభ్యర్థులు, వారి కుటుంబాలు ప్రభుత్వాన్ని నిలదీస్తాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనంతపురం, కర్నూలు వంటి ఆర్థికంగా వెనుకబడిన జిల్లాలలో ఉపాధ్యాయ ఉద్యోగం పొందటం కుటుంబాలకు ఒక గౌరవంగా భావిస్తారు. రాష్ట్ర విద్యామంత్రి బొత్స సత్యనారాయణ విజయనగరం జిల్లాకు చెందినవారు. వారు విశాల హృదయంతో ఆలోచించి 30 వేలకు పైగా ఖాళీలతో డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాము.

విద్యారంగ నాణ్యతా ప్రమాణాలు

రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా పాఠశాలల్లో కొన్ని మౌలిక వసతులు కల్పించింది. మధ్యాహ్న భోజనంలో మార్పులు తెచ్చింది. 'నాడు-నేడు' పనుల ద్వారా పాఠశాలల్లో వసతులు ఏర్పడ్డాయి. కాని పిల్లలు, ఉపాధ్యాయులు లేకుండా ఉపయోగమేమిటి? బడి కోసం బస్సు యాత్రలో భాగంగా అనకాపల్లి వద్ద 'దోసూరు' అనే గ్రామం వెళ్లాము. ఆ పాఠశాలను 1902లో పెట్టారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి అక్కడే చదువుకున్నారు. 'నాడు-నేడు'లో భాగంగా ఆ స్కూల్‌లో వసతుల కోసం రూ.26 లక్షలు ఖర్చు చేశారు. స్కూలు చూడముచ్చటగా ఉన్నది. కాని 3,4,5, తరగతుల తరలింపుతో 32 మంది విద్యార్థులలో పంది మంది మాత్రమే మిగిలారు. దీని వలన ఉపయోగం ఏముంది? నాణ్యతా ప్రమాణాలు పెంచటానికి మౌలిక వసతులతో పాటు ఉపాధ్యాయులు ప్రధాన చోదక శక్తిగా ఉంటారని గమనించి, ఉపాధ్యాయ ఖాళీలన్నిటినీ భర్తీ చేయాలని గౌరవ విద్యాశాఖ మంత్రిని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

/ వ్యాసకర్త ఎమ్మెల్సీ,
సెల్ : 8309965083 /

★

అదానీ భారీ బొగ్గు కుంభకోణం

విమర్శ

జార్జ్ జోసెఫ్

గత రెండు దశాబ్దాలుగా, బొగ్గు సంబంధిత అవినీతి కథనాలను భారతదేశం చూసింది. 2014లో యుపిఎ-2 ప్రభుత్వం పతనం కావడానికి, బిజెపి ప్రభుత్వం ఏర్పడడానికి ప్రధాన కారణం బొగ్గు గనుల కుంభకోణం. ఇప్పుడు మోడీ ప్రభుత్వ హయాంలో మరో బొగ్గు కుంభకోణం బైటపడింది. మోడీకి అత్యంత నమ్మకస్తుడైన గౌతమ్ అదానీ దిగుమతి చేసుకున్న బొగ్గు ధరను అత్యంత ఎక్కువగా చూపించి...వేల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడిన కథనాన్ని 'ఫైనాన్షియల్ టైమ్స్' వార్తాపత్రిక బయటపెట్టింది.

అదానీ దిగుమతి చేసుకున్న బొగ్గును వాస్తవ మార్కెట్ ధర కంటే రెండింతలు పెంచి దేశంలోని థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు అధిక ధరలకు విక్రయించడం వెనుక ఉన్న వాస్తవాలను ఈ పత్రిక వెల్లడించింది. భారతీయ కస్టమ్స్ పత్రాలలో పేర్కొన్న వివరణాత్మక విశ్లేషణను ప్రచురించింది. ఫైనాన్షియల్ టైమ్స్ ప్రకారం, భారతదేశంలో విద్యుత్ వినియోగదారుల నుండి అధిక చార్జీలు వసూలు చేయడం వల్ల కలిగే నష్టం రూ. 12,000 కోట్లు దాటుతుంది. అయితే అదానీ గ్రూప్ దీనిని ఎప్పటిలానే కొట్టిపారేసింది. ఇక, భారతదేశంలోని మీడియా అయితే అలాంటి వార్తాపత్రిక ఒకటి వున్నదన్న విషయమే తెలియదన్నట్లుగా వ్యవహరించింది.

అదానీ లాభాల రహస్యమిది...

అదానీ గ్రూప్ గత ఏడేళ్లుగా ఇండొనేషియా నుంచి పెద్ద మొత్తంలో బొగ్గును దిగుమతి చేసుకుంటోంది. దుబాయ్, తైవాన్, సింగపూర్ లోని మధ్యవర్తుల ద్వారా బొగ్గు దిగుమతి అవుతుంది. 2019 నుండి 2021 వరకు జరిగిన 30 రవాణా రికార్డులను ఆ పత్రిక పరిశీలించింది. ఇండొనేషియా నుంచి కొనుగోలు చేసిన వాస్తవ ధర కంటే మూడింతలు ఎక్కువ ధరకు భారత ఓడరేవుల్లో దింపినట్లు స్పష్టమవుతోంది. ఈ రవాణా రికార్డుల విషయమే తీసుకుంటే....అదానీకి ఏడు కోట్ల డాలర్ల అదనపు లాభం వచ్చిందని స్పష్టమవుతోంది. అంటే టన్నుకు 25-30 డాలర్ల చొప్పున ఇండొనేషియాలో లోడ్ చేసిన బొగ్గును భారత నౌకాశ్రయాలలో దించాక...65 నుంచి 80 డాలర్ల మధ్య ఉన్నట్లు చూపారు. అదానీ కంపెనీ బొగ్గును ఆ ధరకు భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలోని థర్మల్ విద్యుత్ ప్లాంట్లు, ఇతర కంపెనీలకు విక్రయించింది. దీనివల్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఉత్పత్తి వ్యయం పెరిగి... సరఫరా చేసే విద్యుత్ రేటు కూడా వాటికనుగుణంగా పెరగాల్సి ఉంది. అదానీ ఖజానాకు కోట్లాది రూపాయలు వచ్చాయిగానీ విద్యుత్ వినియోగదారులు మాత్రం దారుణంగా దోపిడీకి గురయ్యారు.



అదానీ గ్రూప్ గత ఏడేళ్లుగా ఇండొనేషియా నుంచి పెద్ద మొత్తంలో బొగ్గును దిగుమతి చేసుకుంటోంది. దుబాయ్, తైవాన్, సింగపూర్ లోని మధ్యవర్తుల ద్వారా బొగ్గు దిగుమతి అవుతుంది. 2019 నుండి 2021 వరకు జరిగిన 30 రవాణా రికార్డులను ఆ పత్రిక పరిశీలించింది. ఇండొనేషియా నుంచి కొనుగోలు చేసిన వాస్తవ ధర కంటే మూడింతలు ఎక్కువ ధరకు భారత ఓడరేవుల్లో దింపినట్లు స్పష్టమవుతోంది. ఈ రవాణా రికార్డుల విషయమే తీసుకుంటే.... అదానీకి ఏడు కోట్ల డాలర్ల అదనపు లాభం వచ్చిందని స్పష్టమవుతోంది.

ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, ఈ విషయంలో ఫిర్యాదు రావడంతో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) 2016లో దర్యాప్తు ప్రారంభించింది. విచారణలో భాగంగా డిఆర్ఐ పలు కంపెనీలకు నోటీసులు జారీ చేయగా.. 50 నుంచి 100 శాతం మేర ధరలు పెంచినట్లు గుర్తించారు. ఈ కుంభకోణం జరిగిన పద్ధతి ఏమిటంటే, అధిక ధర కలిగిన ఇన్‌వాయిస్‌లను సిద్ధం చేసి, ఇండొనేషియా నుండి బొగ్గును భారతదేశానికి డెలివరీ చేయడం, అది మూడవ దేశంలోని ఏజెన్సీ ద్వారా వచ్చినట్లు చూపడం. అయితే, ధర లెక్కింపు విషయంలో సుప్రీంకోర్టు తమకు అనుకూలమైన తీర్పు నిచ్చిందని అదానీ గ్రూప్ పేర్కొంది. ఫైనాన్షియల్ టైమ్స్ నివేదిక ఒక సంఘటనను స్పష్టంగా వివరిస్తుంది. జనవరి 2019లో 74,820 టన్నుల బొగ్గుతో ఇండొనేషియా నుండి ఓడ బయలుదేరింది. ఇండొనేషియాలో దీని ధర 1.9 మిలియన్ డాలర్లు. అయితే, ఈ నౌక గుజరాత్ లోని ముంద్రాలో ఉన్న అదానీ సొంత ఓడరేవుకు చేరుకోగానే చూపిన ధర 4.3 కోట్ల డాలర్లు! బొగ్గును డిఎల్ అకాసియాలో తీసుకొచ్చారు. ఫైనాన్షియల్ టైమ్స్ ప్రకారం, ఆ సంవత్సరంలో అటువంటి సరుకు రవాణా 30 సార్లు జరిగినట్లు రికార్డులు చూపిస్తున్నాయి. బీమా, ఇతర నిర్వహణ ఖర్చులతో సహా మొత్తం దాని విలువ 142 మిలియన్ డాలర్లు. అయితే, భారత కస్టమ్స్‌కు సమర్పించిన పత్రాల్లో చూపించిన ధర 215 మిలియన్ డాలర్లు. ఆ విధంగా అదానీ గ్రూప్ భారత్‌లో బొగ్గును అత్యధిక ధరకు విక్రయించి లబ్ధి పొందుతోంది.

తైపీ లోని 'హై లింగోస్', దుబాయ్ లోని 'తారస్ కమోడిటీస్ జనరల్ ట్రేడింగ్', సింగపూర్ లోని 'పాన్ ఆసియా ట్రేడ్ లింక్' ఈ వ్యాపారంలో అదానీ గ్రూప్‌కు మధ్యవర్తులుగా వ్యవహరించాయి. వీటిలో కొన్ని కంపెనీలు అదానీ గ్రూప్‌కి చెందిన బినామీ కంపెనీలని వార్తలు వచ్చాయి. దుబాయ్‌లో ఉన్న ఈ కంపెనీలను గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ నడిపాడు. అతని రహస్య కార్యకలాపాలను హిండెన్‌బర్గ్ నివేదిక కూడా ప్రస్తావించింది. కస్టమ్స్ రికార్డుల ప్రకారం, అదానీ గ్రూప్ సెప్టెంబర్ 2021 నుండి జులై 2023 వరకు 2,000 నౌకల బొగ్గును దిగుమతి చేసుకుంది. ఈ పద్ధతిలో 7.3 కోట్ల టన్నుల బొగ్గు భారతదేశానికి చేరుకుందని కస్టమ్స్ పేర్కొంది. కస్టమ్స్‌కు అదానీ అందించిన పత్రాల ప్రకారం టన్నుకు సగటున 130 డాలర్ల చొప్పున బట్వాడా చేసినట్లు వెల్లడవుతోందని ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది. విదేశాల్లో దీని సగటు ధర 60-65 డాలర్లు మాత్రమే.

2016లో ఈ విధంగా రూ.30,000 కోట్లు పెంచినట్లు డిఆర్ఐ అంచనా వేసింది. అప్పటి నుంచి ఆ దిశగా పెద్దగా పరిశోధనలు జరగలేదు. కస్టమ్స్ పత్రాలు, అనేక రకాల సమాచారాల ఆధారంగా జర్నలిస్టులు డాన్ మాక్రామ్, డేవిడ్ షెపర్డ్, మాక్ హార్లో రూపొందించిన కథనం అక్టోబర్ 12న ఫైనాన్షియల్ టైమ్స్‌లో ప్రచురితమైంది. వాస్తవానికి, ఈ నివేదిక వెల్లడించింది గోరంత మాత్రమే. ఏళ్ల తరబడి మోడీ నీడలో అదానీ సాగిస్తున్న ఈ వ్యాపారంలో లక్షల కోట్ల రూపాయల లావాదేవీలు దాగి ఉన్నాయి. ఈ వార్త వెలువడినప్పుడు, అదానీ గ్రూప్ సరైన సమాధానం ఇవ్వకుండా, అందులో పేర్కొన్న ఆరోపణలను తిరస్కరిస్తూ పత్రికా ప్రకటనను మాత్రమే విడుదల చేసింది. నరేంద్ర మోడీ మామూలుగా మౌన బాబా పాత్ర పోషిస్తున్నారు.

(వ్యాసకర్త సీనియర్ ఫైనాన్షియల్ జర్నలిస్ట్)

★

భారత్‌లో పెరిగిన నిరుద్యోగం

- అక్టోబర్‌లో రెండేళ్ల గరిష్ట స్థాయికి
- 10.05 శాతానికి చేరిక : సిఎంఐఇ

న్యూఢిల్లీ : మోడీ పాలనలో దేశ యువత ఉద్యోగాలు లేక విలవిలలాడుతున్నది. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని యువతకు హామీ ఇచ్చిన బిజెపి సర్కారు వారిని వంచిస్తున్నది. ఇందుకు పలు జాతీయ, అంతర్జాతీయ నివేదికలే నిదర్శనం. ఇప్పుడు సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) సమాచారం సైతం ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నది. దీని ప్రకారం.. భారతదేశ నిరుద్యోగిత రేటు సెప్టెంబరులో 7.09 శాతం నుంచి అక్టోబర్‌లో 10.05 శాతానికి పెరిగింది. ఇది మే 2021 నుంచి అత్యధికం. అంటే రెండేళ్ల గరిష్ట స్థాయి అన్నమాట.

అక్టోబర్‌లో గ్రామీణ నిరుద్యోగం 6.2 శాతం నుంచి 10.82 శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం 8.44 శాతంగా నమోదైంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఎకానమీని ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ దీనిని నివేదించింది. ఇటు వ్యవసాయం రంగంలోనూ భారత్ తిరోగమన పరిస్థితిని ఎదుర్కొన్నది. భారత్‌లో ఐదేళ్లలో అత్యంత బలహీనమైన రుతుపవనాలను నమోదు చేయడంతో వ్యవసాయంపై ఎక్కువగా ఆధారపడిన గ్రామీణ ఉపాధి దెబ్బతిన్నది. 2022-23లో నిరుద్యోగ రేటు 3.2 శాతంగా ఉన్నదని గత నెలలో కేంద్రం తెలిపింది. జనవరిలో, ప్రభుత్వ వార్షిక ఆర్థిక సర్వే 2023-'24లో దేశ స్థూల దేశీయోత్పత్తి ఆరు శాతం నుంచి 6.8 శాతం వరకు పెరుగుతుందని అంచనా వేసింది.

కేంద్రంలోని మోడీ సర్కారు చెప్తున్న ఆర్థిక వ్యవస్థ గణాంకాలన్నీ మేడిపండు చందమేనని ఆర్థిక విశ్లేషకులు, నిపుణులు అంటున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పెరిగిందని చూపుతున్నప్పటికీ.. ఆశించిన స్థాయిలో ఉద్యోగ, ఉపాధి కల్పన దేశంలో జరగటం లేదని వారు చెప్తున్నారు. కేంద్రం అనుసరిస్తున్న అస్తవ్యవస్థ ఆర్థిక విధానాలే ఇందుకు కారణమవుతున్నాయని వారు అంటున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశ యువత తీవ్రంగా నష్టపోయే ప్రమాదమున్నదని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం జరగబోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటు.. వచ్చే ఏడాది దేశంలో షెడ్యూల్ ప్రకారం జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లోనూ బిజెపికి దేశ యువత నుంచి తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుందని, అది ఆ పార్టీకి రాజకీయంగా తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని విశ్లేషకులు, నిపుణులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

అదానీ గ్రూప్‌కు వ్యతిరేకంగా కథనాలు

- జర్నలిస్టుల అరెస్టును నిలిపివేసిన సుప్రీం

న్యూఢిల్లీ : అదానీ గ్రూప్‌కు వ్యతిరేకంగా కథనాలు రాసిన ఇద్దరు జర్నలిస్టులకు సుప్రీంకోర్టు మధ్యంతర ఉపశమనం కల్పించింది. వీరి అరెస్టును సుప్రీంకోర్టు నిలిపివేసింది. జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని గుజరాత్ పోలీసుల్ని సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. ఆగస్టు 31న అదానీ గ్రూప్‌కు వ్యతిరేకంగా జర్నలిస్టులు రవి నాయర్ ఆనంద్ మంగనాలే, ఎన్‌బిఆర్ ఆర్కాడియో రాసిన కథనాలు ఒక వైబ్‌సైట్‌లో పోస్టయ్యాయి. దీంతో వీరిపై గుజరాత్ పోలీసులు కేసు నమోదు చేశారు. తమను అరెస్టు చేయకుండా నిరోధించాలని సుప్రీంకోర్టును సదరు జర్నలిస్టులు ఆశ్రయించారు. ఈ పిటీషన్‌ను జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఇద్దరు జర్నలిస్టుల తరపున సీనియర్ న్యాయవాదులు ఇందిరా జైసింగ్, పరాస్‌నాథ్ సింగ్ వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం ఈ అంశంపై స్పందించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

తూత్తుకుడిలో కులదురహంకార హత్య

- పెళ్లైన మూడురోజులకే ఘోరం

చెన్నై : వివాహం చేసుకున్న మూడు రోజులకే ప్రేమ జంటను యువతి కుటుంబ సభ్యులు అతిదారుణంగా హత్య చేశారు. తమిళనాడులోని తూత్తుకుడిలో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది. తూత్తుకుడికి చెందిన మారిసెల్వం (24), కార్తీక (20) రెండేళ్లుగా ప్రేమించుకుని అక్టోబర్ 31న గుడిలో పెళ్లి చేసుకున్నారు. అప్పటి నుంచి మురుగేషన్ నగర్‌లో ఉంటున్నారు. తమ వివాహం గుర్తింపు కోసం స్థానిక మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. మారిసెల్వం ఒక షిప్పింగ్ కంపెనీలో పనిచేస్తున్నారు. గురువారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో దంపతులు ఉంటున్న ఇంట్లోకి రెండు మోటర్‌బైక్‌లపై వచ్చిన ఐదుగురు సభ్యుల ముఠా చొరబడి, దంపతుల్ని దారుణంగా చంపి పరారైంది. మరిసెల్వం వెనుకబడిన కులానికి, కార్తీక అగ్రకులానికి చెందిన వారని స్థానికులు తెలిపారు. కార్తీక బంధువులే ఈ హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు.

సిఎంను రుషికొండకు వెళ్లొద్దంటారా?

- లింగమనేని పిటిషన్ కొట్టివేత
- హైకోర్టుకు వెళ్లండని సుప్రీం సూచన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రుషికొండపై అక్రమ నిర్మాణాలు, జగన్ క్యాంపు ఆఫీస్ ఏర్పాటు చేస్తున్నారంటూ.. విజయవాడకు చెందిన లింగమనేని శివరామ ప్రసాద్ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది. రుషికొండ నిర్మాణాల అంశంపై జోక్యం చేసుకోలేమని ధర్మాసనం పేర్కొంది. హైకోర్టులో రుషికొండ కేసు పెండింగ్‌లో ఉన్నందున అక్కడే పిల్ దాఖలు చేయాలని వెల్లడించింది. రాజకీయ ప్రేరేపితంగా ఉందని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టేసింది. ముఖ్యమంత్రిని రుషికొండకు వెళ్లొద్దంటారా? ఇందులో ప్రజా ప్రయోజనం ఏముంది? అని సిజెఐ చంద్రచూడ్ ప్రశ్నించారు. కోస్టల్ రెగ్యులేటరీ జోనుకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఫైనల్ హియరింగ్ ఉండగా, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి విశాఖపట్నంలో రుషికొండ మీద ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, సీనియర్ అధికారుల కార్యాలయాల ఏర్పాటు కోసం ఎపి సర్కారు 2023 అక్టోబరు 11న ఇచ్చిన జిఓ 2015ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో లింగమనేని శివరామ ప్రసాద్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 48/ఏ ఉల్లంఘనలకు పాల్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యలను వెంటనే నిలువరించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు.

ఎన్‌జిటి, ఎపి హైకోర్టులో ఈ విషయంపై ఉన్న కేసులు పరిష్కారం అయ్యేవరకు రుషికొండపై ఏ విధమైన నిర్మాణాలు, ప్రారంభ కార్యక్రమాలు జరగకుండా వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని లింగమనేని శివరామ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు.. హైకోర్టులో రుషికొండ కేసు పెండింగ్‌లో ఉన్నందున అక్కడే పిల్ దాఖలు చేయాలని సూచించింది.

ఫైజల్ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణ

న్యూఢిల్లీ : లక్షద్వీప్ ఎంపి మహ్మద్ ఫైజల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రెండోసారి పునరుద్దరించారు. హత్యాయత్నం కేసులో ఫైజల్‌కు విధించిన శిక్షను సుప్రీంకోర్టు సస్పెండ్ చేయడంతో ఆయన సభ్యత్వాన్ని లోక్‌సభ సెక్రటేరియట్ ఈ నెల 2న పునరుద్ధరించింది. హత్యాయత్నం కేసులో ఫైజల్‌ను లక్షద్వీప్ సెషన్స్ కోర్టు దోషిగా నిర్ధారించడంతో ఈ ఏడాది జనవరిలో ఫైజల్‌పై అనర్హత వేటుపడింది. సెషన్స్ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా కేరళ హైకోర్టును ఫైజల్ ఆశ్రయించారు. సెషన్స్ కోర్టు తీర్పును కేరళ హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. దీంతో ఫైజల్‌పై అనర్హత వేటును ఎత్తివేశారు. కేరళ హైకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలైంది. దీనిని విచారించిన సుప్రీంకోర్టు ఈ కేసును మళ్లీ పరిశీలించాలని కేరళ హైకోర్టును ఆదేశించింది. ఈసారి ఫైజల్‌పై శిక్షపై స్టే విధించేందుకు కేరళ హైకోర్టు నిరాకరించడంతో అక్టోబర్ 4న రెండోసారి ఫైజల్‌పై అనర్హత వేటు పడింది. మళ్లీ కేరళ హైకోర్టుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఫైజల్ ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఆయనకు అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసింది.

భారత్, ఇటలీ మధ్య భాగస్వామ్య ఒప్పందం

రోమ్ : కార్మికులు, విద్యార్థులు, వృత్తినిపుణుల సేవలు, రాకపోకలకు సంబంధించి భారత్, ఇటలీ మధ్య మొబిలిటీ అండ్ మైగ్రేషన్ పార్టనర్‌షిప్ ఒప్పందం కుదిరింది. ఇటలీ విదేశాంగ మంత్రి ఆంటానియో తాజనితో భారత విదేశాంగ మంత్రి జై శంకర్ చర్చల అనంతరం ఈ ఒప్పందం కుదిరింది. పోర్చు గల్, ఇటలీలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా జై శంకర్ రోమ్‌లో వున్నారు. సమగ్ర, ఫలప్రదమైన సమావేశం జరిగిందంటూ జైశంకర్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. పశ్చిమాసియా పరిస్థితులు, ఉక్రెయిన్ ఘర్షణ, ఇండో-పసిఫిక్‌ల్లో స్థితిగతుల గురించి ఇరువురు నేతలు సమగ్ర చర్చలు జరిపారు. భారత్ చొరవలకు, జి 20 అధ్యక్ష బాధ్యతల నిర్వహణకు ఇటలీ మద్దతును ఆయన అభినందించారు. ఇరు దేశాల మధ్య కార్మికులు, విద్యార్థులు, వృత్తి నిపుణులను పంపడానికి చర్చల ముగింపులో మొబిలిటీ అండ్ మైగ్రేషన్ పార్టనర్‌షిప్ ఒప్పందం కుదిరిందని చెప్పారు. ఇటలీలో భారతీయులు 1,80,000మంది వున్నారు. బ్రిటన్, నెదర్లాండ్స్ తర్వాత ఇటలీలోనే భారతీయులు ఎక్కువ. ప్రధానంగా వీరందరూ వ్యవసాయం, పాల ఉత్పత్తులు, తోలు పరిశ్రమ, నిర్మాణ కార్యకలాపాలు, సేవల పరిశ్రమ వంటి ఆర్థిక రంగాల్లో సెటిలయ్యారు.

మహిళలను వేధిస్తున్నారు

- పౌరులపై దాడి చేస్తున్నారు
- మణిపూర్ పోలీసులపై పది మంది కుకీ ఎమ్మెల్యేల ఆగ్రహం

ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో జాతి హింసకు సంబంధించిన గొడవలు సద్దుమణగటం లేదు. రాష్ట్ర పోలీసుల తీరుపై అధికార బిజెపి, విపక్ష పార్టీలకు చెందిన కుకీ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు మహిళలను వేధిస్తున్నారనీ, తమ గ్రూపునకు చెందిన వ్యక్తులపై దాడి చేశారని ఆరోపించారు. వీరిలో 8 మంది బిజెపి ఎమ్మెల్యేలే కావటం గమనార్హం. మయన్మార్ సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రంలోని మోరే పట్టణంలో మణిపూర్ పోలీస్ సబ్ డివిజనల్ పోలీసు అధికారి చింగ్తామ్ ఆనంద్‌ను అనుమానిత కుకీ ఉగ్రవాదులు కాల్చి చంపిన రెండు రోజుల తర్వాత ఎమ్మెల్యేలు ఈ ప్రకటన చేశారు. అధికారి మరణానికి సంతాపం తెలుపుతూ.. తెంగ్నౌపాల్ జిల్లాలో, ముఖ్యంగా మోరేలో కుకీ-జోమి-హ్మార్ పౌరులకు వ్యతిరేకంగా మణిపూర్ పోలీసులు, ప్రత్యేకించి కమాండోలు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. తెంగ్నౌపాల్‌లోని సినం కుకి గ్రామంలోని నివాసితుల ఇళ్లు, ఆస్తులు, వాహనాలను కమాండోలు ధ్వంసం చేశారని పేర్కొన్నారు. "మోరేలో రాష్ట్ర బలగాలు విచక్షణారహిత కాల్పులు, పౌర ఆస్తులు, వాహనాలు, గృహోపకరణాలు, విలువైన ఆభరణాలు, పత్రాలు, బంగారం, నగదుతో సహా దోచుకోవడం, మహిళలు, పిల్లలు, సామాన్య ప్రజల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారు" అని విమర్శించారు. "చాలామంది మహిళలు కమాండోల దాడికి, వేధింపులకు గురయ్యారు. బాధితులు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు" అని వివరించారు. ఈ ఏడాది మే 3 నుంచి మెయితీ, కుకీ గ్రూపుల మధ్య హింసలో వందలాదిమంది బలైన సంగతి తెలిసిందే.

జగన్ కేసుల విచారణలో ఆలస్యం ఎందుకవుతోంది?

- సిబిఐ, సిఎం జగన్‌తో సహా ప్రతివాదులకు సుప్రీం నోటీసులు
- మీకు సంబంధమేంటి? ఎంపి రఘురామకు ప్రశ్న

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎపి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణలో విపరీతమైన జాప్యం ఎందుకు జరుగుతోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ మేరకు సిబిఐ, సిఎం జగన్‌తోపాటు ప్రతివాదులకు సుప్రీం నోటీసులు జారీ చేసింది. ఎంపి రఘురామ కృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. జగన్ అక్రమాస్తుల కేసులో విచారణ ఎందుకు జాప్యం అవుతుందో కారణాలు చెప్పాలని సిబిఐకి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. పిటిషన్‌దారు రఘురామ కృష్ణరాజుపై పలు ప్రశ్నలు సంధించింది. జగన్ అక్రమాస్తుల కేసుకు, రఘురామకు ఏమిటి సంబంధం అని ప్రశ్నించింది. రఘురామ ఫిర్యాదుదారు, బాధితుడు కూడా కానప్పుడు ఎందుకు పిటిషన్ వేశారని సుప్రీం అడిగింది. ఫిర్యాదుదారు కానప్పటికీ పిటిషన్ దాఖలు చేయొచ్చని ఎంపి రఘురామ తరపున సీనియర్ న్యాయవాది కోర్టుకు తెలిపారు. మూడో వ్యక్తి ఎందుకు పిటిషన్ వేశారని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన వ్యక్తి కదా అని కోర్టు అడుగ్గా.. ఎంపి రఘురామ వైసిపి ఎంపినే అని ఎంపి తరపున న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు. సిబిఐ, సిఎం జగన్, ఎంపి విజయ సాయిరెడ్డి, సహా ప్రతివాదులుగా ఉన్న అరబిందో, హెటిరో గ్రూప్, ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్, ఎం శ్రీనివాసరెడ్డి, కె నిత్యానందరెడ్డి, పి శరత్ చంద్రారెడ్డి, బిపి ఆచార్య, యద్దనపూడి విజయలక్ష్మి, పిఎస్ చంద్రమౌళి, జగతి పబ్లికేషన్స్, జనని ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థలకు నోటీసులిచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు జనవరికి వాయిదా వేసింది. జగన్‌పై కేసుల విచారణను వేరే రాష్ట్రానికి మార్చాలని ఎంపి రఘురామ సుప్రీంలో పిటిషన్ వేశారు. తెలంగాణ సిబిఐ కోర్టులో జగన్ కేసులపై విపరీతమైన జాప్యం జరుగుతోందని, 3071 సార్లు సిబిఐ కోర్టు వాయిదా వేసిందని, జగన్ ప్రత్యక్ష హాజరుకు కూడా సిబిఐ కోర్టు మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. వందల కొద్ది డిశ్చార్జి పిటిషన్లు వేసినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు.

బిజెపికి మద్దతా?

(మొదటి పేజీ తరువాయి)

అనుకూల, ప్రజాస్వామ్య, లౌకిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని కోరారు. ఈ విషయాలన్నిటినీ ప్రజలకు చెప్పేందుకే సిపిఎం ఆధ్వర్యాన ప్రజారక్షణ యాత్ర చేస్తున్నట్టు చెప్పారు. 2024లో ఎన్నికల్లో మళ్లీ కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకుండా చేయాలని, రాష్ట్రంలో దాని పల్లకీ మోస్తున్న మూడు పార్టీలూ తమవైఖరి మార్చుకోవాలని సూచించారు. తమ రాజకీయ వైఖరి స్పష్టంగా ఉందని, బిజెపిని వ్యతిరేకించి వచ్చేవారితో కలిసి పనిచేస్తామని, సానుకూలంగా ఉండేవారిపై పోరాడతామని పేర్కొన్నారు. ఇక్కడ వైసిపి, టిడిపి, జనసేన బిజెపితో సానుకూలంగా ఉన్నాయని తెలిపారు. దీనిపై వారి వైఖరి మార్చుకోవాలని అన్నారు. సిపిఐతో ఉమ్మడిగా వెళ్లేందుకు ప్రయత్నిస్తామని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ వైసిపి అనుసరిస్తున్న విధానాల ఫలితంగా రాష్ట్రంలో ప్రజలపై పెనుభారాలు పడుతున్నాయని తెలిపారు. వీటికి వ్యతిరేకంగా సిపిఎం పోరాడుతోందని వివరించారు.

ఇజ్రాయిల్‌కు మద్దతు ఇవ్వడం అన్యాయం

పాలస్తీనాపై అన్యాయంగా దాడులు చేస్తున్న ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా పెట్టిన తీర్మానానికి మద్దతు ఇచ్చే విధంగా ప్రధాన మంత్రి మోడీ వ్యవహరించడం అన్యాయమని బి.వి. రాఘవులు అన్నారు. పశ్చిమాసియా దేశాల్లో ఆయిల్‌పై పట్టుకోసం అమెరికా పాలస్తీనాపై ఇజ్రాయిల్‌ను ఉసిగొల్పిందని, దీనిద్వారా ఆయిల్ ఉత్పత్తి దేశాలపై పట్టుకోసం ప్రయత్నిస్తోందని చెప్పారు.

దీనికి అభివృద్ధి చెందిన దేశాలు మద్దతు ఇవ్వడం, దానికి ఇండియా ప్రధాని వంతపాటడం దారుణమని పేర్కొన్నారు. దాన్ని కూడా ముస్లిం వ్యతిరేక ప్రచారానికి వాడుకుంటూ బిజెపి నాయకులు మూర్ఖత్వంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. కేరళలో బాంబు పేలుడు జరిగితే దానికి హమాస్‌తో లింకుపెట్టి బిజెపి కేంద్ర మంత్రి తప్పుడు ప్రచారం చేశారని, ఆయనపై అక్కడి ప్రభుత్వం కేసు నమోదు చేసిందని అన్నారు. దేశంలో ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో బిజెపికి ఎదురుగాలి వీస్తోందని చెప్పారు. ఇప్పటికే దేశంలో ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని, నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయని అన్నారు. ఉపాధి అధారిత పరిశ్రమలు లేవని అన్నారు. ఇదే అంశాన్ని ఇటీవల ఆర్‌బిఐ కూడా నివేదిక ఇచ్చిందని వివరించారు. అంతర్జాతీయంగా చూసినా అన్ని రంగాల్లోనూ దేశం వెనుకబడుతోందని పేర్కొన్నారు. ప్రధాని మోడీ ఒక మతానికి ప్రతినిధిగా వ్యవహరిస్తూ ఇతర మతాలను అవమానించే విధంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఆ ధోరణి సరికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇండియా వేదికలో ఉన్న పార్టీలతో సానుకూలంగా వ్యవహరించాల్సి ఉందని అన్నారు. దాని తీరుపై ఇప్పటికే నితీష్‌కుమార్, అఖిలేష్‌యాదవ్ అభ్యంతరాలు వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఇటువంటి పద్ధతులను కాంగ్రెస్ సరిచేసుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, నాయకులు కె.శ్రీదేవి, బోయి సత్యబాబు, కె.దుర్గారావు, బి.రమణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి కులగణన

(మొదటి పేజీ తరువాయి)

మూడు సెంట్లు ఇవ్వాలనే ప్రతిపాదనకు కూడా మంత్రి మంత్రి మండలి అంగీకారం తెలిపింది. ఈ ప్రకియలో జర్నలిస్టులను కూడా భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ప్రతిపాదనలకు ఆమోదం:

భారీ ప్రాజెక్ట్‌లకు వివిధ రకాల రాయితీలను కల్పిస్తూ ఈ నెల 30న సిఎం అధ్యక్షతన జరిగిన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రెండు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు స్పెషల్ ప్యాకేజీ ఇవ్వాలన్న ఎస్ఐపిబి నిర్ణయానికి క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది.

భూ కేటాయింపులు

కర్నూలుజిల్లా ఓర్వకల్లులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు 4.12 ఎకరాలు

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లెలో ఎపిఐఐసికి 2.92 ఎకరాలు

శ్రీకాకుళం, విశాఖ, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు.

నెల్లూరు జిల్లా రావూరులో 39.08 ఎకరాల భూమిని రామాయపట్నం నాన్ మేజర్ పోర్టు నిర్మాణం కోసం ఎపి మారిటైమ్ బోర్డుకు కేటాయింపు.

విశాఖపట్టణం జిల్లా పెందుర్తి మండలం నరవలో ప్రముఖ జానపదకళాకారుడు వంగపండు ప్రసాదరావు సతీమణి వంగపండు విజయలక్ష్మికి వెయ్యి గజాల ఇంటి స్థలం కేటాయింపు.

కర్నూలులో సెకండ్ నేషనల్ లా యూనివర్శిటీ, స్టేట్ క్వాజీ జ్యుడీషియల్ అండ్ లీగల్ ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటుకు మరో వంద ఎకరాలు

దత్తారంగఢ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న అమ్రారామ్, చిత్రంలో బృందాకరత్ తదితరులు

నోహర్ నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి మంగేజ్ చౌదరికి మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాజస్థాన్‌లో సిపిఎం అభ్యర్థుల నామినేషన్లు

- భారీ ర్యాలీలు, సభలు
- వేలాదిగా తరలివచ్చిన జనం
- దత్తారంగఢ్ సభకు బృందాకరత్ హాజరు

జైపూర్ : రాజస్థాన్‌లోని పలు నియోజకవర్గాల్లో సిపిఎం అభ్యర్థులు శుక్రవారం తన నామినేషన్లను సమర్పించారు. నామినేషన్లు దాఖలు చేసే సందర్భంగా భారీ ర్యాలీలు, బహిరంగ సభలు ఏర్పాటు చేశారు. వీటికి వేలాదిమంది సిపిఎం కార్యకర్తలు, మద్దతుదారులు, ప్రజలు హాజరయ్యారు. దత్తారంగఢ్ నియోజకవర్గంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ సమక్షంలో సిపిఎం అభ్యర్థిగా అమ్రారామ్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు ముందు భారీ ఊరేగింపు నిర్వహించారు. నామినేషన్ వేసిన తరువాత జరిగిన బహిరంగ సభలో బృందకరత్, అమ్రా రామ్ ప్రసంగించారు. ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి కిషెన్ పారిక్, ఇతర నియోజకవర్గాలకు చెందిన సిపిఎం అభ్యర్థులు ప్రసంగించారు. శుక్రవారం దూద్ నియోజకవర్గం నుంచి పెమా రామ్, సికార్ నియోజకవర్గం నుంచి ఉస్మాన్ ఖాన్ సిపిఎం అభ్యర్థులుగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా సికార్ పట్టణంలో ఈ ఇద్దరు అభ్యర్థులూ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి అభ్యర్థులు ప్రసంగించారు. దుంగార్‌పూర్ (ఎస్‌టి) నియోజకవర్గం నుంచి సిపిఎం అభ్యర్థిగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గౌతమ్‌లాల్ దామోర్ నామినేషన్ వేశారు. రాష్ట్ర నాయకులు దులి చంద్ మీనా, విమల్ భగోరా సమక్షంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా దుంగార్‌పూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నోహర్ నియోజకవర్గం నుంచి మంగేజ్ చౌదరి సిపిఎం అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ర్యాలీలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

నామినేషన్‌కు ముందే సిపిఎం అభ్యర్థి అరెస్టు

రాష్ట్రంలోని తారానగర్ నియోజకవర్గం నుంచి సిపిఎం అభ్యర్థిగా ప్రకటించిన నిర్మల్ రాణాను నామినేషన్ వేయడానికి ముందే పోలీసులు అరెస్టు చేశారు. గతంలో ప్రజాసమస్యలపై నిర్వహించిన ఆందోళనకు సంబంధించిన కేసులో నిర్మల్ రాణాను అరెస్టు చేశారు. దీంతో ఆయన నామినేషన్ దాఖలు చేయలేకపోయారు. ఎన్నికల ప్రక్రియను తారుమారు చేసే ఇలాంటి డర్టీ ట్రిక్స్‌ను ఖండించాలని సిపిఎం పిలుపునిచ్చింది. 200 ఎమ్మెల్యే స్థానాలు ఉన్న రాష్ట్రంలో ఈ నెల 25న ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబరు 3న ఫలితాలను ప్రకటించనున్నారు.

క్యూబాపై అమెరికా ఆంక్షలకు పెరుగుతున్న వ్యతిరేకత

- ఐరాస తీర్మానం పట్ల వెనిజులా హర్షం

కారకస్ : క్యూబాపై అమెరికా ఆర్థిక ఆంక్షలకు వ్యతిరేకంగా ఐక్యరాజ్య సమితి ఆమోదించిన తీర్మానం పట్ల వెనిజులా హర్షం వ్యక్తం చేసింది. క్యూబాపై అమెరికా అమలు చేస్తున్న ఆర్థిక, వాణిజ్య ఆంక్షలను తక్షణమే విరమించాలని కోరుతూ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అత్యధిక మెజారిటీతో తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 187 దేశాలు ఓటు వేశాయి. ఈ విజయం తమది కూడా అని భావిస్తున్నట్లు వెనిజులా విదేశాంగ మంత్రి వాయాన్ గిల్ అన్నారు. అమెరికా ఆంక్షలకు అంతర్జాతీయ వ్యతిరేకత పెరుగుతోందన్నారు. క్యూబాపై దశాబ్దాల పాటూ అమెరికా అనుసరిస్తున్న ఆర్థిక, వాణిజ్య, ఆర్థిక ఆంక్షలకు అంతర్జాతీయంగా తీవ్ర వ్యతిరేకత వస్తోందని తెలిపారు. క్యూబా అధ్యక్షుడు మిగ్వెల్ డియాస్ కానెల్, క్యూబా ప్రజలకు అభినందనలు తెలియచేశారు. 31 సంవత్సరాలుగా ఏటా క్యూబాపై ఆంక్షలను ఎత్తివేయాలంటూ విజ్ఞప్తులు వస్తూనే ఉన్నాయి. ఈసారి 187మంది అనుకూలంగా ఓటు చేశారు. ఉక్రెయిన్ గైర్హాజరు కాగా, అమెరికా, ఇజ్రాయిల్ వ్యతిరేకంగా ఓటు వేశాయి.

గృహిణులు, వ్యవసాయ కార్మికులకు ఏటా ఆర్థిక సాయం

- ఛత్తీస్‌గఢ్‌లో బిజెపి మేనిఫెస్టో విడుదల

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లో అధికారంలోకి వస్తే పేద కుటుంబాలకు చెందిన గృహిణులకు, భూమి లేని వ్యవసాయ కార్మికులకు వార్షిక ఆర్థిక సహాయం చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. పేద కుటుంబాలకు వంటగ్యాస్ సిలిండర్‌ను రూ.500కే అందిస్తామని తెలిపింది. శుక్రవారం బిజెపి తన ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసింది. రాయ్‌పూర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 'ఛత్తీస్‌గఢ్ 2023 కోసం మోడీ హామీ' పేరుతో ఈ మేనిఫెస్టోను కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల చేశారు. రాష్ట్రంలో తొలి దశ ఎన్నికలకు (ఈ నెల 7న) నాలుగు రోజుల ముందు బిజెపి తన మేనిఫెస్టోను విడుదల చేసింది. గృహిణులకు ఏడాదికి రూ.12 వేలు, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.10 వేలు ఇస్తామని ప్రకటించింది. ఎకరాకు 21 క్వింటాళ్ల ధాన్యాన్ని క్వింటాల్‌కు రూ.3,100 చొప్పున కొనుగోలు చేస్తామని, అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఖాళీగా ఉన్న లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని తెలిపింది. రాష్ట్ర ప్రజలను అయోధ్యలోని రామ మందిర సందర్శనకు తీసుకెళ్తామని, విదార్థులు కాలేజీకి వెళ్లడానికి ప్రయాణ ఛార్జీల కింద నెలకు రూ.500 నగదు బదిలీ చేస్తామని తెలిపింది.

ఎన్నికల్లో పోటీ చేయం..

- కాంగ్రెస్‌కు భేషరతుగా మద్దతు : వైఎస్ షర్మిల

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పోటీ చేయడంలేదని, కాంగ్రెస్‌కు భేషరతుగా మద్దతు ప్రకటిస్తుందని ఆ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల తెలిపారు. హైదరాబాద్‌లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండాలనే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కెసిఆర్‌కు తిరిగి అవకాశం ఇవ్వొద్దని పలువురు కాంగ్రెస్ నేతలు తమను కోరారని చెప్పారు. వైఎస్ఆర్ నిర్మించిన పార్టీని ఓడించడం భావ్యంకాదని భావించినట్టు తెలిపారు. దేశంలో అతి పెద్ద సెక్యులర్ పార్టీ కాంగ్రెస్సేనని అన్నారు. పాలేరు నుంచి పోటీలో ఉండబోమని షర్మిల స్పష్టం చేశారు. వైఎస్ఆర్‌టిపి ఆధ్వర్యంలో రాష్ట్రంలో వేల కిలో మీటర్లు పాదయాత్ర చేశామని, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం దీక్షలు చేశామని తెలిపారు. అయినా ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తగిన రాజకీయ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు.

కమ్యూనిస్టులతో చర్చలు కొనసాగుతున్నాయి : రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

'కమ్యూనిస్టులు మాకు సహజసిద్ధ మిత్రులు. చర్చల కోసం సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కమిటీ వేశాం. ఆ కమిటీ సమన్వయం చేస్తున్నది. నిర్ధిష్టమైన నిర్ణయం వెలువడగానే ప్రకటిస్తాం. ఆ ప్రక్రియ ముగియలేదు. చర్చలు కొనసాగుతున్నాయి' అని టిపిసిసి అధ్యక్షులు, ఎంపి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యుజె) ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో ఆయన మాట్లాడారు. బిజెపి, ఎంఐఎం బిఆర్ఎస్ కూటమి ఒక వైపు... కాంగ్రెస్, కోదండరాం, కలిసివస్తే కమ్యూనిస్టులు, ప్రజా సంఘాలు మరోవైపు ఉన్నాయన్నారు.

బిజెపికి ఎదురుదెబ్బ

- స్వతంత్ర అభ్యర్థిగా మధ్యప్రదేశ్ సిఎం సన్నిహితుడి తనయుడు

భోపాల్ : మధ్యప్రదేశ్ బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, ఖాండ్వా ఎంపీ నంద్ కుమార్ సింగ్ చౌహాన్ కుమారుడు హర్షవర్ధన్ సింగ్ చౌహాన్ బిజెపికి రాజీనామా చేశారు. ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌కు నందకుమార్ మంచి మిత్రుడు. హర్షవర్ధన్ సింగ్ చౌహాన్ బుర్హాన్‌పూర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఆయన్ని బుజ్జగించే ప్రయత్నాలు బెడిసికొట్టాయి.

లచ్మన్‌గర్ నుంచి రాజస్థాన్ పిసిసి చీఫ్ నామినేషన్

జైపూర్: రాజస్థాన్ పిసిసి అధ్యక్షుడు గోవింద్ సింగ్ దొతసారా లచ్మన్‌గర్ అసెంబ్లీ నియోజకవర్గంలో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. తన అనుచరులతో కలిసి వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు.

ఒపిఎస్‌ను పునరుద్ధరించండి

(మొదటి పేజీ తరువాయి)

రాజధాని ఢిల్లీలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు కదంతొక్కారు. మోడీ సర్కారు విధానాలకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.

అనంతరం ఉద్యోగ సంఘం నేత సుభాష్ లాంబ, ఉపాధ్యాయ సంఘం నేత సిఎన్ భార్తి అధ్యక్షతన జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను తీవ్రంగా ఎండగట్టారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, పెన్షన్ ప్రైవేటీకరణకు మూలకారణమైన మోడీ ప్రభుత్వాన్ని ఓడించటమే తక్షణ కర్తవ్యమని అన్నారు. అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీకుమార్ మాట్లాడుతూ.. పిఎఫ్ఆర్‌డిఎను రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను మానుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వాలని, వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) అధ్యక్షులు కెఎస్ హరికృష్ణ మాట్లాడుతూ.. విద్యలో కేంద్రీకరణ, వ్యాపారీకరణ, కాషాయీకరణకు దోహదపడుతున్న జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణమైన లౌకిక, ప్రజాస్వామిక విద్యా విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల నేతలు ఎస్‌బి యాదవ్, రూపక్ సర్కార్, సిఎన్ భారతి, అశోక్ తులే, కె రాఘవేంద్రన్ మాట్లాడారు.

తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎస్‌టిఎఫ్ఐ అనుబంధ సంఘం యుటిఎఫ్ ఆధ్వర్యాన వేలాది మంది ఉపాధ్యాయులు చలో ఢిల్లీలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అరుణ కుమారి, నాగమణి, ఏలూరు జిల్లా అధ్యక్షులు పివి నరసింహారావు పాల్గొన్నారు.

చిన్నారి

మీ కోసం

కొబ్బరి చిప్పలు పసుపు పచ్చగా మారకుండా ఉండాలంటే.. వాటిని సీసాలో పెట్టి మూతపెట్టాలి.

జీవన సౌరభం

ఆశతో ఉన్న వాడికి అధికారం ఇస్తే దోచుకుతింటాడు. ఆశయంతో ఉన్నవాడికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాడు.

ఎందుకు? ఎందుకు?

పువ్వులు ఉన్నవి ఎందుకు?
పరిమళమిచ్చేటందుకు!
నవ్వులు ఉన్నవి ఎందుకు?
నవ్యతనొందేటందుకు!

మువ్వలు ఉన్నవి ఎందుకు?
మధురిమలిచ్చేటందుకు!
గువ్వలు ఉన్నవి ఎందుకు?
స్వేచ్ఛగ ఎగిరేటందుకు!

మనసులు ఉన్నవి ఎందుకు?
ప్రేమలు పుట్టేటందుకు!
మాటలు ఉన్నవి ఎందుకు?
మమతలు చూపేటందుకు!

వానలు కురియును ఎందుకు?
పంటలు పండేటందుకు!
వనములు విరియును ఎందుకు?
సొగసులు రువ్వేటందుకు!

చేతులు ఉన్నవి ఎందుకు?
సాయం చేసేటందుకు!
కన్నులు ఉన్నవి ఎందుకు?
మంచిని చూసేటందుకు!

భాషలు ఉన్నవి ఎందుకు?
భావం తెలిపేటందుకు!
పొత్తములున్నవి ఎందుకు?
జ్ఞానం జుర్రేటందుకు!

– గద్వాల సోమన్న,99664 14580.

నేను గీసిన బొమ్మ

మమ్మల్ని తీర్చిదిద్దిన మాస్టారు

హాయ్ ఫ్రెండ్స్,

నా పేరు సరస్వతి అనూజ. నేను జక్కాపూర్ (తెలంగాణ) ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాను. ఇప్పటివరకు నేను వేసిన చిత్రాలు వివిధ పత్రికల్లో 20కి పైగా ప్రచురితమయ్యాయి. నేనే కాదు, మా స్కూలు విద్యార్థులు బాల సాహిత్యంలో అనేక రచనలు చేశారు. ఇప్పటివరకు 105 కథలు, 120 కవితలు, 50 గేయాలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. 215 బొమ్మలు కూడా వివిధ పత్రికల్లో ముద్రణ అయ్యాయి. మా పాఠశాల విద్యార్థులు వివిధ సాహిత్య పోటీల్లో పాల్గొన్నారు. మా విద్యార్థులు రాసిన జక్కాపూర్ బడి పిల్లల కథలు (కథలు –2019), మధుర పద్యాలు (కవిత్వం –2020), జక్కాపూర్ జక్కన్నలు (చిత్ర లేఖనం– 2022) ప్రచురితమయ్యాయి. మా స్కూలు పిల్లలు కథలకు తగిన బొమ్మలు, బొమ్మలకు తగిన కథలు రాయగలరు. మాలోని సృజనాత్మకతను వెలికితీ యడానికి వినూత్న మైన కార్యక్రమాలు రూపొంది ంచిన మా మాస్టారు బైతి దుర్గయ్య గారంటే మాకెంతో ఇష్టం. మొన్నీమధ్య నేను మా సార్ రూపాన్ని చిత్రకళగా వేసి బహుకరించాను. మీరూ చూడండి.

– సరస్వతి అనూజ, 9వ తరగతి, జక్కాపూర్ ఉన్నతపాఠశాల, సిద్ధిపేట జిల్లా, 99590 07914.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

రాగాల హార్మోనియం పెట్టె C/O రాపాక

భారతీయ సంస్కృతిలో సంగీతం ఒక అంతర్భాగం. సప్త స్వరాలనే వారసత్వ ఆస్తిగా భావించిన సంగీత కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. ఆ కోవకే చెందుతుంది శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం రాపాక గ్రామానికి చెందిన సింహాద్రి సత్యనారాయణ కుటుంబం. కాలాన్ని మరిపించి, మానసిక ఆనందం కలిగించే సంగీత పరికరాల్లో హార్మోనియం ఒకటి. ఇప్పటికీ ప్రముఖ సంగీత దర్శకులెందరో హార్మోనియంపైనే పాటలకు ట్యూన్లు కడుతున్నారంటే సరిగమల ప్రపంచంలో దాని ప్రాధాన్యత ఏమిటో తెలుస్తుంది. అలాంటి హార్మోనియానికి శ్రీకాకుళం జిల్లాలోని రాపాక కేరాఫ్ అడ్రసుగా నిలుస్తోంది.

హార్మోనియం పెట్టెకు ఎందరో సామాన్యులను మాన్యులను చేసింది. వారి శ్రుతి, లయలకు నడకలు నేర్పింది. రాపాక జంక్షన్‌లో నేటికీ మూడు స్వరాలు, ఆరు రాగాలుగా విరాజిల్లుతోంది. పొందూరు ఖాదీ, బొబ్బిలి వీణ, కాకినాడ కాజాలకు ఎంతటి పేరుందో రాపాక హార్మోనియంలకు రాష్ట్రవ్యాప్తంగా అంతటి పేరుంది. ఆంధ్రా, తెలంగాణాతోపాటుగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సంగీత, జానపద, రంగ స్థల కళాకారులు వీటిని బాగా ఆదరిస్తున్నారు.

వృత్తికే అంకితమైన సింహాద్రి కుటుంబం

గతంలో ఎంతో ఉజ్వలంగా కొనసాగిన హార్మోనియం పరిశ్రమ నేడు మసక బారినా ప్రాధాన్యతను మాత్రం కోల్పోలేదు. గతంలో వీటి తయారీదారులు, మరమ్మతులు చేసేవారు అనేకమంది ఇక్కడ ఉండేవారు. ఈ వృత్తిలో మనుగడ కష్టసాధ్యం కావటంతో అనేకమంది పనివారు వేరే పనుల్లోకి మారిపోయారు. స్థానిక సింహాద్రి సత్యనారాయణ కుటుంబం మాత్రం ఈ వృత్తికే అంకితమై రాపాక హార్మోనియం వైభవాన్ని కాపాడుతోంది. సంగీత వాయిద్యాల తయారీకి ఆదరణ, ఆదాయం తగ్గిపోతున్నప్పటికీ ఆ వృత్తిపై, సంగీతంపై మక్కువతో హార్మోనియం తయారీలో కుమారులకు కూడా తర్ఫీదునిచ్చి, వారిని సైతం ఈ రంగంలోనే కొనసాగించటం సత్యనారాయణ కళాతృష్ణకు నిదర్శనం.

ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం

హార్మోనియం తయారీ పరిశ్రమను మా కుటుంబ వారసత్వంగా కొనసాగిస్తున్నాం. ఉత్తరాంధ్రలో మాకు మంచి పేరుంది. తయారీకి బాగా ఖర్చు అవుతుంది. ముందు మేము పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. అందువల్ల భారంగా మారి కొన్ని ఆర్డర్లు వదిలేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ముందస్తు ఆర్డర్లకు అడ్వాన్సులు తీసుకుని తయారుచేస్తున్నాం. రాష్ట్రప్రభుత్వం స్పందించి హార్మోనియం పరిశ్రమగా గుర్తించి రుణాలు ఇస్తే బాగుంటుంది. ఇది చాలా నైపుణ్యమైన కళ. మేము కొనసాగిస్తాం. ప్రభుత్వం నుంచి కూడా సహకారం అందించాలని కోరుతున్నాం.

– సింహాద్రి శ్రీనివాసరావు, హార్మోనియం తయారీదారు

స్వయంకృషితో ఎదిగిన సత్యనారాయణ

సంగీతంలో తగినంత ప్రవేశం, వడ్రంగంలో ప్రావీణ్యం ఉండి నిపుణులైన సత్యనారాయణ మంచి హార్మోనియం తయారీదారుగా గుర్తింపు పొందారు. పీసపాటి నరసింహమూర్తి వంటి నట చక్రవర్తుల సరసన హార్మోనిస్టుగా తగినంత సంగీతానుభవం, స్వయంకృషితో నేర్చుకున్న వండ్రంగం ఆయన్ను ఈ కళలోనూ మెరిపించాయి. ఆయన కుమారులు శ్రీనివాసరావు, అన్నాజీరావు కూడా తండ్రి శిష్యరికంలో రాటుదేలి ఈ వృత్తినే జీవనాధారంగా మలచుకున్నారు.

రాయితీ రుణాలు ఇవ్వాలి

మేము తయారుచేసే హార్మోనియంలకు రాష్ట్రస్థాయిలో పేరుంది. తరతరాలుగా వీటి తయారీనే వృత్తిగా చేసుకుని జీవిస్తున్నాం. అన్ని ఖర్చులు పోను మాకు కూలి రూ.500 చొప్పున మాత్రమే మిగులుతోంది. అందువల్ల ఇప్పటికి మేము ఆర్థిక స్వావలంబన సాధించలేకపోతున్నాం. పెట్టుబడి లేకపోవటంతో హార్మోనియాలు కొనుగోలు చేసే వారి నుంచి అడ్వాన్సు తీసుకుని తయారుచేస్తున్నాం. ప్రభుత్వం రుణాలు ఇస్తే ప్రోత్సాహకరంగా ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం కింద రూ.లక్ష రుణంగా ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని కోరుతున్నాం.

– సింహాద్రి అన్నాజీరావు, హార్మోనియం తయారీదారు

విభిన్న మోడళ్లలో ...

సంగీత రంగంలో ప్రవేశంపాటు వడ్రంగి పనిలో ప్రావీణ్యం పొందిన సింహాద్రి సత్యనారాయణ ప్రస్థానం 2006లో ముగిసింది. తండ్రి నేర్పిన విద్యకు పదునుపెడుతూ మరింతగా ఆయన కుమారులు రాణిస్తున్నారు. భజనలకు ఉపయోగించే సింగిల్ రీడ్, బుర్ర కథ, హరికథలకు ఉపయోగించే డబుల్‌రీడ్స్, నాటకాలకు వాడే త్రిబుల్ రీడ్స్, బాలనాగమ్మ తదితర సెట్టింగ్ నాటకాలకు ఉపయోగించే ఫోర్త్ రీడ్, ఫెడల్ హార్మోనియంలు వీరు తయారు చేస్తున్నారు. రూ.8000 నుంచి రూ.1.50 లక్షల ధరల్లో అన్ని రకాల హార్మోనియంలు తయారులు చేయటంలో వీరు వాసికెక్కారు.

గుజరాత్, మహారాష్ట్రల నుంచి ముడిసరుకు

హార్మోనియం తయారీ కొంచెం కష్టమే. ఖర్చుతో కూడుకున్నదే. దీనికి అవసరమైన కడ్డీలు, వైర్లు, తోలు, సెల్యులాయిడ్, ప్లాస్టిక్ తదితర ముడిసరుకులు మహారాష్ట్ర, గుజరాత్ తదితర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ఎక్కువకాలం ఉండేందుకు రాజమండ్రి నుంచి టేకు, గుమ్మడి కలపలను తెస్తున్నారు. మరికొన్నింటిలో పనస కలపను కూడా వాడుతున్నారు. సాధారణంగా 15 రోజుల నుంచి ఆరు నెలలు కాలంలో తయారుచేసేవి కూడా ఉన్నాయి. కోరుకున్న డిజైన్లు, మన్నిక, రూపం, ధరలు ఇలా వర్గీకరించి కళాకారులు మెచ్చేలా తయారుచేస్తున్నారు. సింగిల్ రీడ్ హార్మోనియం విలువ రూ.8000 నుంచి రూ.10 వేలు, డబుల్ రీడ్ రూ.15 వేలు నుంచి రూ.30 వేలు వరకూ, త్రిబుల్ రీడ్ ధర రూ.70 వేలు నుంచి రూ.1.50 లక్షల మధ్య ఉంటుంది. ఇవి కాకుండా వేరే డిజైన్లు, సైజుల్లో ఎవరైనా ఆర్డర్ ఇస్తే దానికి అనుగుణంగా తయారుచేసి ఇస్తున్నారు.

–కొంచాడ మహేశ్వరరావు, పొందూరు విలేకరి, శ్రీకాకుళం జిల్లా 9652885898

సిఆర్‌జెడ్‌కు విరుద్ధంగా కట్టడాలు

- మత్స్యరంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులను ఆదుకోవాలి
- ఎఐఎఫ్‌ఎఫ్‌డబ్ల్యుఎఫ్ వర్క్ షాప్‌లో జాతీయ నేతలు

ప్రజాశక్తి–కాకినాడ ప్రతినిధి

మత్స్యకార రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని, మత్స్యకారులను ఆదుకోవాలని పలువురు వక్తలు అన్నారు. అఖిల భారత మత్స్యకారులు, మత్స్య కార్మిక సమైక్య (ఎఐఎఫ్ఎఫ్ డబ్ల్యుఎఫ్) జాతీయ సమావేశాలు శుక్రవారం కాకినాడలో ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశాలకు సమైక్య జాతీయ అధ్యక్షులు దెబాశేష్ బర్మన్ అధ్యక్షత వహించారు. 16 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి పులివిల్లై స్టాన్లీ మాట్లాడారు. బ్లూ ఎకానమీ ఆఫ్ షోర్ ఏరియాస్ మినరల్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు ఫార్మా ఇండస్ట్రీలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, టూరిజం పేర్లతో సముద్ర తీర ప్రాంతాల్లో కోస్టల్ రెగ్యులేటర్ జోన్ (సిఆర్‌జెడ్)కు విరుద్ధంగా అనేక కట్టడాలను నిర్మించి సముద్ర తీరప్రాంతాన్ని కబ్జా చేస్తున్నారన్నారు. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిషేధించిన ఫార్మా ఇండస్ట్రీలను భారతదేశం అనుమతిస్తోందని విమర్శించారు. ఈ పరిశ్రమల వ్యర్థాలు సముద్రంలో కలవడం వల్ల అనేక జలచరాలు అంతరించిపోతాయని వివరించారు. మత్స్య సంపదపై ఆధారపడిన కోట్లాదిమంది మత్స్యకారులు జీవనాధారం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. తీరప్రాంతాన్ని నాశనం చేసే చర్యలను అరికట్టాలని డిమాండ్ చేశారు. సిఐటియు ఆలిండియా అధ్యక్షులు, ఫెడరేషన్ ఉపాధ్యక్షులు కె.హేమలత మాట్లాడుతూ.. సహజ సిద్ధమైన పర్యావరణ పరిరక్షణను ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలన్నారు. మత్స్యకారుల ఉపాధికి భద్రతను కల్పించాలని కోరారు. మత్స్యకారులు మరణిస్తే దేశవ్యాప్తంగా ఒకే విధంగా రూ. 20 లక్షలు తక్షణ ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందించేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. మత్స్య సంపదకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆధునిక వృత్తి పరికరాలు సబ్సిడీతో అందించాలని డిమాండ్ చేశారు. ఈ వర్క్ షాప్‌లో ఫెడరేషన్ కోశాధికారి మమత, మాజీ మంత్రి, ఫెడరేషన్ త్రిపుర రాష్ట్ర అధ్యక్షులు సుదాన్‌దాస్, జాతీయ కార్యదర్శి ఉమా సర్కార్, కేరళ ప్రతినిధి బషీర్, తెలంగాణ నాయకులు, జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, కొప్పు పద్మ, ఒడిశా నుంచి ఉల్లాస్, మహారాష్ట్ర నుంచి సందీప్ పాటిల్, బీహార్ నుంచి రామ్ బాలక్, ఎపి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కర్రి చంద్రశేఖర్, కొల్లాటి శ్రీనివాసరావు, జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు చెక్క రమణి తదితరులు పాల్గొన్నారు. మత్స్యకార రంగాన్ని కాపాడడం కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తోన్న మత్స్యకార వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, మత్స్యకారులు ఎదుర్కొంటు న్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలు, ఫెడరేషన్‌ను బలోపేతం చేసే దిశగా ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు జాతీయ నాయకులు తెలిపారు.

సర్పంచుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

సర్పంచుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని, సర్పంచుల న్యాయమైన 11 డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎపి సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం శుక్రవారం విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మిముత్యాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. మూడేళ్ళుగా రాష్ట్రంలో సర్పంచుల 11 డిమాండ్లు పరిష్కరించకపోవడం వల్ల 12,918 గ్రామాల్లో 3.50 కోట్ల మంది గ్రామీణ ప్రజలు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఆంధ్రా సన్న బియ్యానికి డిమాండ్

- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

ఆంధ్రా సన్న బియ్యానికి చుట్టుపక్కల రాష్ట్రాల్లో మంచి డిమాండు ఉండటం వల్ల పోటీపడి మరీ ఎక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారని పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ సిఎం ఆంధ్రా బియ్యాన్ని తామే కొనుగోలు చేస్తున్నామ ని చేసిన ప్రకటనను ఖండించారు. రాష్ట్రంలో రైతులు పండించే ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి రెండు మూడు రోజుల్లో చెల్లింపులు చేస్తున్నామన్నారు.

పోలవరాన్ని ముంచారు : దేవినేని ఉమా

ప్రజాశక్తి – పోలవరం

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరాన్ని గోదావరిలో ముంచిందని టిడిపి నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శిం చారు. పోలవరంలోని ఇటుకలకోటలో పట్టిసీమ ఎత్తిపోతల పథకం డెలివరీ ఛానల్‌ను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరి జలాలకు పసుపు, కుంకుమ సమర్పిం చారు. అనంతరం పట్టిసీమ ఎత్తిపోతల పథకంలో పంపుల పనితీరును పరిశీలించారు.

ఆఫ్ఘన్ ఖాతాలో మరో గెలుపు

- నెదర్లాండ్స్‌పై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం

లక్నో: ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు తొలిసారి నాలుగు మ్యాచుల్లో విజయం సాధించింది. ఇంగ్లండ్, పాకిస్తాన్, శ్రీలంకలపై ఇప్పటికే నెగ్గిన ఆఫ్ఘన్ జట్టు నేడు.. నెదర్లాండ్స్‌పై 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ జట్టు ఆఫ్ఘన్ బౌలర్ల ధాటికి 46.3ఓవర్లలో 179 పరుగులకే కుప్ప కూలింది. ఆ లక్ష్యాన్ని ఆఫ్ఘన్ జట్టు 31.3ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 181 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఆఫ్ఘన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిది (56 నాటౌట్) జట్టును ముందుండి నడిపించాడు. రహ్మత్ షా(52), అజ్మతుల్లా ఒమర్జాయ్ (31 నాటౌట్) సత్తా చాటాడు. నెదర్లాండ్స్ బౌలర్లలో వాన్ బీక్, వాన్ డెర్ మెర్వ్, సకీబ్ జుల్ఫికర్ వికెట్ తీశారు. ఈ గెలుపుతో ఆఫ్ఘనిస్థాన్ సెమీస్ అవకాశాలు మరింత మెరుగయ్యాయి. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్‌ను తొలి నుంచే ఆఫ్ఘన్ బౌలర్లు కట్టడి చేశారు. సైబ్రాండ్(58) అర్ధసెంచరీకి తోడు అకెర్మన్(29), మ్యాక్స్ ఓవుడ్ (42) టాప్ స్కోరర్స్. వీరు ముగ్గురు ఔటయ్యేసరికి నెదర్లాండ్స్ 19.3ఓవర్లలో 92పరుగులు చేసి పటిష్టంగా ఉంది. ఆ తర్వాత నెదర్లాండ్స్ బౌలర్లు వరుసగా వికెట్లు కూల్చి ఊపిరిసలపనివ్వలేదు. స్టార్ బ్యాటర్, కెప్టెన్ ఎడ్వర్డ్స్(0)కి తోడు లీడే(3), సకీబ్(3), వాన్ బీక్(2) స్వల్పస్కోర్లకే పెవీలియన్‌కు పంపారు. దీంతో నెదర్లాండ్స్ 113పరుగులకే 6వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఆఫ్ఘన్ బౌలర్లు రాణించారు. నబీ(3/28), నూర్ అహ్మద్(2/31), ముజీబ్(1/40)కి తోడు నలుగురు బ్యాటర్స్‌ను రనౌట్ చేసి నెదర్లాండ్స్‌ను కట్టడి చేశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మహ్మద్ నబి లభించింది.

స్కోర్‌బోర్డు...

నెదర్లాండ్స్ ఇన్నింగ్స్: బర్రెసి (ఎల్‌బి)ముజీబ్ 1, ఓవర్డ్ (రనౌట్) అజ్మతుల్లా 42, అకెర్మన్ (రనౌట్)రషీద్/క్రామ్ 29, సైబ్రాండ్ (రనౌట్)నబి/ఇక్రామ్ 58, ఎడ్వర్డ్ (రనౌట్) ఇక్రామ్ 0, లీడే (సి)ఇక్రామ్ (బి)నబి 3, షకీబ్ (సి)ఇక్రామ్ (బి)నూర్ అహ్మద్ 3, వాన్ బిక్ (స్టంప్)ఇక్రామ్ (బి)నబీ 2, వాన్–డెర్–మెర్వ్ (సి)ఇక్రామ్ (బి)నూర్ అహ్మద్ 11, ఆర్యన్ (నాటౌట్) 10, వాన్ మీకెరన్ (ఎల్‌బి)నబి 4, అదనం 18. (46.3ఓవర్లలో ఆలౌట్) 179పరుగులు. **వికెట్ల పతనం:** 1/3, 2/92, 3/92, 4/92, 5/97, 6/113, 7/134, 8/152, 9/169, 10/179 **బౌలింగ్:** ముజీబ్ 10–0–40–1, ఫారూఖీ 5–0–36–0, అజ్మతుల్లా 3–0–11–0, నబి 9.3–1–28–3, రషీద్ ఖాన్ 10–0–31–0, నూర్ అహ్మద్ 9–0–31–2.

ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్: గుర్బాజ్ (సి)ఎడ్వర్డ్స్ (బి)వాన్–బెక్ 10, ఇబ్రహీం జద్రాన్ (బి)వాన్–డెర్–మెర్వ్ 20, రామత్ షా (సి అండ్ బి)షకీబ్ జులిఖర్ 52, హష్మతుల్లా (నాటౌట్) 56, అజ్మతుల్లా (నాటౌట్) 31, అదనం 12. (31.3ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 181పరుగులు. **వికెట్ల పతనం:** 1/27, 2/55, 3/129 **బౌలింగ్:** ఆర్యన్ 8.3–0–49–0, వాన్–బీక్ 7–0–30–1, మీకెరన్ 5–0–35–0, మెర్వ్ 5–0–27–1, సకీబ్ 3–0–25–1, అకెర్మన్ 3–0–12–0

వన్డే ప్రపంచకప్‌లో నేడు
పాకిస్తాన్ × న్యూజిలాండ్
(వేదిక: బెంగళూరు, ఉ.10.30గం॥లకు)
ఇంగ్లండ్ × ఆస్ట్రేలియా
(వేదిక: అహ్మదాబాద్; మ.2.00గం॥లకు)

సెమీస్ రేసులోనే ఆఫ్ఘన్ కూడా..

ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో సంచలనాలు నమోదవుతున్నాయి. దాదాపు సెమీస్ ఆశలు వదులుకున్న ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ జట్లకు అదృష్టం కలిసొచ్చింది. శుక్రవారం జరిగిన 7వ లీగ్ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు 7వికెట్ల తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించి 8 పాయింట్లతో 5వ స్థానానికి ఎగబాకింది. మూడు, నాలుగో స్థానాల్లో ఉన్న ఆసీస్, న్యూజిలాండ్ జట్లకూ 8పాయింట్లే ఉన్నా.. నెట్ రన్‌రేట్ ఆధారంగా ఆ రెండు జట్లు 3, 4లో నిలిచాయి. ఆఫ్ఘన్ జట్టు సెమీస్‌కు చేరాలంటే చివరి రెండు లీగ్ మ్యాచుల్లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలను ఓడిస్తే నేరుగా సెమీస్‌కు చేరుతుంది. రెండు మ్యాచుల్లో ఓడితే దాదాపు సెమీస్ ఆశలు వదులుకున్నట్లే. ఒక మ్యాచ్‌లో నెగ్గినా.. మిగతా మ్యాచ్‌ల ఫలితాల ఆధారంగా సెమీస్‌కు చేరే అవకాశాలున్నాయి. వన్డే ప్రపంచకప్‌లో నాలుగు మ్యాచుల్లో నెగ్గి ఆఫ్ఘన్ జట్టు ఇప్పటికే నూతన అధ్యాయం లిఖించింది. మరోవైపు పాకిస్తాన్ సెమీస్ రేసులో నిలవాలంటే నేడు న్యూజిలాండ్ తప్పక ఓడించాల్సిందే.

జబాలియా శరణార్థి శిబిరంపై మళ్లీ దాడి

- పాలస్తీనా వర్కర్ల బహిష్కరణ
- నెతన్యాహుతో బ్లింకెన్ మంతనాలు

జెరూసలెం, గాజా : గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న హంతక దాడులు శుక్రవారం 28వ రోజుకు చేరుకున్నాయి. ఇంతవరకు ఈ దాడుల్లో 9,300 మంది పాలస్తీనీయులు చనిపోయారు. శుక్రవారం గాజాలోని అతిపెద్ద ఆసుపత్రి సమీపంలో ఇజ్రాయిల్ సేనలు బాంబుల వర్షం కురిపించాయి. ఈ దాడిలో అంబులెన్స్‌లు దెబ్బతిన్నాయి. ప్రాణ నష్టం కూడా సంభవించింది. మరో వైపు ఇజ్రాయిల్‌లో వున్న గాజాకి చెందిన వర్కర్లందరినీ నెతన్యాహు ప్రభుత్వం దేశం నుంచి బహిష్కరించింది. గాజాలోని దాదాపు 18,500మంది బయట పనిచేసేందుకు వర్క్ పర్మిట్లు వున్నాయి. గురువారం నాడు బ్యూరెజ్, జబాలియా శరణార్థి శిబిరాలపై ఇజ్రాయిల్ మరోసారి దాడి చేసి 40 మందిని పొట్టనబెట్టుకుంది.

ఇజ్రాయిల్‌తో సంబంధాలను కలిగివుండడం నేరంగా పరిగణించే బిల్లుపై ట్యునీసియా పార్లమెంటు చర్చిస్తోంది. ఇజ్రాయిల్‌తో సంబంధాలు పెట్టుకుంటే 6–10 ఏళ్ల వరకు జైలు శిక్ష, 10వేల నుంచి లక్ష దినార్ల వరకు జరిమానా విధించాలని ఈ బిల్లు చెబుతోంది.

ఇజ్రాయిల్ గాజాలో సాగిస్తున్న మారణహోమానికి నిరసనగా బహ్రెయిన్ టెల్‌అవీవ్‌లోని తన రాయబారిని వెనక్కి రప్పించింది.

ఇజ్రాయిల్‌కు అమెరికా సైనిక సాయం

ఇజ్రాయిల్‌కు 14.5 బిలియన్ డాలర్ల సైనిక సాయాన్ని అమెరికా ప్రతినిధుల సభ ఆమోదించింది. 226–196 ఓట్ల తేడాతో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ప్రణాళిక ఆమోదం పొందింది.

రిపబ్లికన్ హౌస్ కొత్త స్పీకర్ మైక్ జాన్సన్ నేతృత్వంలో మొదటి ప్రధాన కార్యాచరణ ఇది. ఇజ్రాయిల్ ఉక్కు కవచానికి నాలుగు బిలియన్ల డాలర్లను కేటాయించడంతోపాటు అమెరికా ఆయుధగారం నుండి స్లింగ్ క్షిపణి రక్షణ వ్యవస్థలు, సైనిక పరికరాలను తరలించనున్నారు.

నెతన్యాహుతో బ్లింకెన్ చర్చలు

గాజాలోని పాలస్తీనియన్లను కాపాడేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ వ్యాఖ్యానించారు. గాజాకు పంపే మానవతా సాయాన్ని కూడా గణనీయంగా పెంచాల్సి వుందన్నారు.

మైక్రో ఫైనాన్సే దిక్కు!

- భారీగా రుణ వ్యాపారం
- రాష్ట్రంలో ఏడాది కాలంలో 46 శాతం అదనం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి – అమరావతి

దేశ వ్యాప్తంగా సామాన్య ప్రజానీకానికి రుణ అవసరాలు తీర్చుకోవడానికి మైక్రో ఫైనాన్స్ సంస్థలే దిక్కుగా మారుతున్నాయి. బ్యాంకులతోపాటు, ఇతర ఆర్థిక సంస్థల నుండి రుణం పొందడం కష్టంగా మారడంతో పెద్ద సంఖ్యలో ప్రజానీకం ఈ సంస్థల వైపు మొగ్గు చూపుతున్నారు. కార్పొరేట్లకు, పలుకుబడి ఉన్న వ్యక్తులకు అప్పులు ఇవ్వడానికి చూపే ఆసక్తి సాధారణ ప్రజల పట్ల బ్యాంకులు చూపకపోవడం ఈ పరిస్థితికి కారణం. ప్రముఖ ఆర్థిక విశ్లేషణ సంస్థ సా–ధన్ ఈ ఏడాది ద్వితీయ త్రైమాసిక నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా గత ఏడాది తో పోలిస్తేతో ఈ ఏడాది జూన్‌నాటికి 20.98శాతం ఎక్కువగా మైక్రోఫైనాన్స్ వ్యాపారం సాగింది. ప్రస్తుతం 2.41 కోట్ల మైక్రో ఫైనాన్స్ రుణ ఖాతాలు ఉన్నట్లు తేలింది. వీటిద్వారా రూ.3,58,700 కోట్ల రుణం ఉన్నట్లు నిర్ధారించారు. తెలుగు రాష్ట్రాల్లో పెద్దఎత్తున మైక్రో ఫైనాన్స్ వ్యాపారం సాగుతోంది. గత ఏడాదిలో పోలిస్తే రాష్ట్రంలో ఈ సంవత్సరం 46 శాతం రుణగ్రస్తుల ఖాతాలు పెరిగాయి. పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా ఈ పరిస్థితి ఏర్పడటం గమనార్హం. రాష్ట్రంలో గత ఏడాది జూన్ నాటికి 6.96 లక్షల రుణ ఖాతాలు ఉండగా, ఈ ఏడాదికి 10.18 లక్షలకు ఖాతాలు పెరిగాయి. గత ఏడాది జూన్ నాటికి రాష్ట్రంలో రూ.8,167 కోట్ల రుణం ఉండగా, ఈ సంవత్సరం ఆ మొత్తం రూ.12,875 కోట్లకు చేరింది. తెలంగాణలో గతేడాది రూ.1,288 కోట్లుగా ఉన్న రుణం ఈ ఏడాది జూన్ నాటికి రూ.1,778 కోట్లకు.. అంటే 38 శాతం పెరిగినట్లు సా–ధన్ వెల్లడించింది. మైక్రో ఫైనాన్స్ రుణ ఖాతాల్లో అగ్రస్థానంలో ఉన్న బీహార్‌లో గతేడాది 1.50 కోట్ల రుణ ఖాతాలు ఉండగా, ఈ ఏడాది జూన్ నాటికి 28 శాతం పెరుగుదలతో 1.93 కోట్లకు చేరుకుంది. తరువాత స్థానాల్లో తమిళనాడు (1.86 కోట్లు), ఉత్తరప్రదేశ్ (1.36 కోట్లు), కర్ణాటక (1.24 కోట్లు), పశ్చిమ బెంగాల్ (1.21 కోట్లు), మహారాష్ట్ర (1.17 కోట్లు) ఉన్నాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68